# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 19 నవంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 230, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## వార్తా సంస్థలకు... సోషల్ మీడియా చెల్లించాలి

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ నవంబర్ 18 (నిఘా న్యూస్): తమ వేదికలపై షేరైన, చదివే కంటెంట్‌కు సోషల్ మీడియా సంస్థలు సాంప్రదాయ వార్తా సంస్థలకు చెల్లింపులు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఆ మొత్తం తగినంతగా, న్యాయబద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన దీనిపై ..మిగతా 2లో

## రామ్‌గోపాల్ వర్మకు బెయిల్ నిరాకరణ



అమరావతి నవంబర్ 18 (నిఘా న్యూస్): సినీ దర్శకులు రామ్ గోపాల్ వర్మకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ప్రకాశం జిల్లా మద్దిపాడులో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌ను ..మిగతా 2లో

# ఇటలీ నేతకు.... రేవంత్ గులాం

## నేను ఎవరికీ గులాంగిరి చేయడం లేదు



అవినీతి, గాలి మాటలతో ప్రజలు విసిగి పోతున్నారు
దిగజారుడు రాజకీయాలను సమాజం యాక్సెప్ట్ చేయదు
ఆ ఇద్దరు రాజకీయాలను భ్రష్టు పట్టించారు
తెలంగాణలో 35 లక్షల సభ్యత్వం పూర్తి
ఈ నెల 22న మండల, జిల్లా ఎన్నికల తేదీలు ఖరారు
ఈ నెల చివరి వరకు పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలి
సామరస్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలి
కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ వర్క్ షాప్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ యాడ్‌లని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు**

హైదరాబాద్ నవంబర్ 18 (నిఘా న్యూస్): సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 35 లక్షల సభ్యత్వం తెలంగాణలో పూర్తి అయిందన్నారు. ఈ నెల చివరి వరకు పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. సామరస్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ కమిటీ లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22 న ఢిల్లీలో జరిగే సమావేశంలో మండల, జిల్లా ఎన్నికల తేదీలు ఖరారు అవుతాయని తెలిపారు. వచ్చే నాలుగేళ్లు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో ఉంటూ పోరాడాలన్నారు. బీఆర్ఎస్ లాగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుంది. రెండింటికీ తేడా లేదా అని ప్రశ్నించారు. అదే అవినీతి, అదే గాలిమాటలు ప్రజలు విసిగి పోతున్నారని అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటే తెలంగాణకు ఇబ్బంది అని సూచించారు. సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దిగజారుడు రాజకీయాలను తెలంగాణ సమాజం యాక్సెప్ట్ చేయదన్నారు. జుగుప్సాకరంగా, రాజకీయాలంటే అసహ్యించుకునే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శుద్ధ పూస లెక్క మాట్లాడుతుంది. ఏమీ చేశారని ..మిగతా 2లో




## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో... ముగిసిన ప్రచార హోరు

### జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు

### దుమారం రేపిన పత్రికా ప్రకటనలు

న్యూఢిల్లీ నవంబర్18(నిఘా న్యూస్): మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్ర మంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్య నాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాక రేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి ..మిగతా 2లో




## మహారాష్ట్రలో... కోటీశ్వరులతో పేదలు పోటీ

ధారావి మ్యాప్, గౌతమ్ అదానీ, నరేంద్ర మోడీల ఫొటోను ఆవిష్కరించిన రాహుల్ గాంధీ 2



## ఏపీలో శాంతి భద్రతలు మెరుగు పడ్డాయి

మహిళలపై అత్యాచారాలు, వాడీవేడి చర్చ
వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన హోం మంత్రి 2

## రేప్ కేసులో నిందితుడైన సురేష్ కేటీఆర్ అనుచరుడే

**మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా..? అలా చెబితే వెంటనే పనులు ఆపేస్తాం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్ నవంబర్ 18(నిఘా న్యూస్): మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చి చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్ధరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని ..మిగతా 2లో

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



వరంగల్, నవంబర్ 18 (నిఘా న్యూస్): వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు. మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని ..మిగతా 2లో



## కొడంగల్‌కు వలస వచ్చిన రేవంత్

### జనాల కంటే ఫార్మా కంపెనీలపై ప్రేమ

### పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన

### బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నేతలు డీకే అరుణ, ఈటల

హైదరాబాద్ నవంబర్ 18 (నిఘా న్యూస్): ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు ఎనిమిది నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ..మిగతా 2లో

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

### సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?



**లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు**
**గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు**
**తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి**
**భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది**
**లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..**
**ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

న్యూఢిల్లీ, నవంబర్ 18 (నిఘా న్యూస్): మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు. లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ..మిగతా 2లో



## జనవరిలో పదవుల పందేరం

### కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

### స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

### కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ పిలుపు

సంగారెడ్డి నవంబర్ 18(నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని, తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క ..మిగతా 2లో

## బీజేపీలో చేరిన ఆప్ నేత కైలాష్ గహ్లోట్




న్యూఢిల్లీ నవంబర్ 18 (నిఘా న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆప్‌లో కీలక నేత కైలాశ్ గహ్లోట్ సోమవారం బీజేపీలో జాయిన్ అయ్యారు. ఢిల్లీ రవాణా శాఖ మంత్రిగా పని చేసిన గహ్లోట్ ఆదివారం ఆప్ ప్రాథమిక సభ్యత్వంతో పాటు మంత్రి పదవికి రాజీనామా చేసి కేజ్రీవాల్‌కు లేఖ పంపారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వం తీర్చలేని హామీలు ఇస్తోందని ఆరోపించారు. బీజేపీలో కైలాష్ గహ్లోట్ ఈ సందర్భంగా ఇది నాకు సులభమైన నిర్ణయం ..మిగతా 2లో

## ఏపీలో రోజుకు 59 హత్యాచారాలు

**రాజకీయాలపై పెడుతున్న శ్రద్ధ మహిళల రక్షణపై లేదు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ**



అమరావతి నవంబర్ 18 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ పాలకులు రాజకీయాలపై పెడుతున్న శ్రద్ధ. మహిళల రక్షణపై పెట్టడం లేదంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ విమర్శించారు. ఏపీ అసెంబ్లీలో మహిళల రక్షణ, వారిపై దాడి కేసుల విషయమై జరిగిన చర్చపై షర్మిళ స్పందించారు. ట్విట్టర్ ..మిగతా 2లో

# ఇటలీ నేతకు రేవంత్ గులాం



మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి యే మొఖం పెట్టుకుని వెళ్తున్నారు. సిగ్గుండాలి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ ఇస్తున్న యాడ్ లని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఎవరికీ గులాంని కాదు. భారతీయులకు గులాంని అన్నారు. ఇటలీ దేశం నుండి వచ్చిన నేతకు మీరు గులాం అన్నారు. తెలంగాణకు విమోచన చేసిన సర్దార్ పటేల్ పుట్టిన గడ్డకు గుజరాత్ కి గులాంనే అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన గుజరాత్ గడ్డకి నేను గులాంను అన్నారు. ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు 340 రోజులు అవుతున్న చేయలేదన్నారు. ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలియదా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. పెన్షన్ ఒక రూపాయి పెంచలేదు. ఒక్కరికి కొత్తగా పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటి అనడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని తెలిపారు. వాళ్ళు వాళ్ళు ఒకటి. కలిసి మంత్రి వర్గాల్లో పనిచేసారన్నారు. కాంగ్రెస్ మాట్లాడిన, బీఆర్ఎస్ మాట్లాడిన బీజేపీ గురించే మాట్లాడుతున్నాయన్నారు. బీజేపీ లేకుండా తెలంగాణ రాజకీయాలు లేవు. భవిష్యత్ బీజేపీదే అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పై ఆలోచన చెయ్యాలన్నారు. అబద్దాలతో, ఆర్ఆర్ టాక్స్ తో సీఎం రేవంత్ రెడ్డి సంవత్సరం గడిపారన్నారు. చెట్ల మీద విస్తరులు కుడుతున్నారని తెలిపారు. తెలంగాణ సమాజాన్ని తాకట్టు పెట్టి బీఆర్ఎస్ అప్పు చేసిందన్నారు. నేనేమన్నా తక్కువ తిన్నానా అని అప్పుల కోసమే ఒక టాస్క్ ఫోర్స్ నీ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కమిషన్ ల కోసం గత ప్రభుత్వం లెక్కనే ఈ ప్రభుత్వం అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని తెలిపారు. బీజేపీ కి 36 శాతం, 76 లక్షల ఓట్లు వస్తాయని ఎవరు ఊహించలేదన్నారు. తెలంగాణను మద్యం, అప్పుల, ఏటీఎం రాష్ట్రంగా మార్చి వేశారన్నారు. ఎక్కడ చూసిన కుంభకోణం అని తెలిపారు. కాంట్రాక్టర్ లు వచ్చే పరిస్థితి లేదు. కుటుంబ సభ్యులను పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. కమిషన్ లు ఇచ్చే కాంట్రాక్టర్ లు మాత్రమే తెలంగాణలో ఉన్నారన్నారు. జెన్యూన్ కాంట్రాక్టర్ లు లేరు. ఇది చాలా ప్రమాదకర పరిస్థితి అన్నారు.

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

మొదటి పేజీ తరువాయి...

ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరఫున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

## కొడంగల్‌కు వలస వచ్చిన రేవంత్

మొదటి పేజీ తరువాయి...

ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ పాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాసరోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

## బీజేపీలో చేరిన ఆప్ నేత కైలాష్ గహ్లోట్

మొదటి పేజీ తరువాయి...

కాదన్నారు. అన్నా హజారే ఉద్యమం చేసే సమయంలో నేను ఆప్‌లో ఉన్నాను. ఎమ్మెల్యే, మంత్రిగా ఢిల్లీకి నావంతు సేవలు అందించానని పేర్కొన్నారు. ఇక, నేను బీజేపీలో చేరడం రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయమని కొందరు భావిస్తున్నారు. అలాగే, ఒత్తిడి వల్లే కమలం గూటికి వచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ఒత్తిడి వల్ల ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకోలేదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు మళ్లీ తను మంచి వాడిని అనే సర్టిఫికెట్ ఇచ్చే వరకూ పదవిలో ఉండబోనని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దీంతో అతిషిని ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత కైలాశ్ అసంతృప్తికి కారణం కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమైతుంది.

**కైలాష్ గహ్లోట్ ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్లవచ్చు : మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్**

మాజీ మంత్రి కైలాష్ గహ్లోట్ బీజేపీలో చేరడంపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సోమవారం మాట్లాడుతూ గహ్లోట్ తన స్వంత నిర్ణయాలు తీసుకోగలరు. అతను స్వేచ్ఛగా ఉన్నాడు. ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్లవచ్చని అన్నారు. ఇదిలా ఉండగా కైలాష్ గహ్లోట్ రాజీనామాపై ఆప్ సీనియర్ నాయకుడు దుర్గేష్ పాఠక్ మాట్లాడుతూ ఢిల్లీ మాజీ మంత్రిని ఈడీ, ఆదాయపు పన్ను శాఖ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు చాలా నెలలుగా ప్రశ్నిస్తున్నాయి.. ఆ ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఆమ్ ఆద్మీ పార్టీని వీడారని పేర్కొన్నారు. బీజేపీలో చేరితే కేసులు మొత్తం పోయి క్లీన్ చిట్ వస్తుందనే ధీమాతో కైలాష్ పార్టీ ఫిరాయించాడని పాఠక్ ఆరోపించారు. అయితే, ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన కీలక వాగ్దానాలను నెరవేర్చడంలో ఆప్ ప్రభుత్వం విఫలమయ్యిందని మాజీ మంత్రి కైలాష్ గహ్లోట్ ఆరోపించారు. యమునా నదిని స్వచ్ఛమైన జలాలుగా మారుస్తామన్నారు.. కానీ, ఆ పని చేయలేక పోయింది. బహుశా గతంలో ఎన్నడూ చూడనంత కాలుష్యంలో యమునా నది కూరుకు పోయిందని ఆరోపించారు. కేజ్రీవాల్ కొత్త అధికారిక బంగ్లా 'షీష్ మహల్' చుట్టూ వివాదం కొనసాగడంపై కూడా ఆయన మండిపడ్డారు.

## ఏపీలో రోజుకు 59 హత్యాచారాలు

మొదటి పేజీ తరువాయి...

వేదికగా వైసీపీ, టీడీపీ పార్టీల తీరుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఏద్కెనా జరిగినప్పుడు, హడావిడి చేస్తున్న ప్రభుత్వాలు ఆ తర్వాత మాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. రాష్ట్రంలోని శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో. అక్కడ మహిళలు, చిన్నారుల మీద జరుగుతున్న దాడులను చూస్తే తెలుస్తుంది. ఇదే అంశాన్ని ప్రస్తావించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంధ్రప్రదేశ్ విడిపోయనప్పటి నుంచి ఇప్పటి వరకు దాడులు ఎందుకు ఆగలేదని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను అరికట్టడంలో వైసీపీ, టీడీపీ లు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. దాడుల్ని సమర్థవంతంగా నిరోధించాల్సింది పోయి .నీ పాలనలో ఎక్కువ జరిగాయంటే, నీ పాలనలోనే ఎక్కువ జరిగాయని ఆరోపించుకుంటున్నారు అని అన్నారు. ఏపీ శాసనమండలిలో జరిగిన చర్చే అందుకు నిదర్శం అన్నారు. మహిళలపై దాడులకు సంబంధించి 2014 నుంచి 19 వరకు రాష్ట్రంలో నమోద్కెనవి 83 వేల 202 కేసులేనట, 2019 నుంచి 24 వరకు నమోద్కెనవి లక్షా 508 కేసులంట. అంటే. టీడీపీ పాలనలో కంటే వైసీపీ హయాంలోనే 20 శాతం ఎక్కువ కేసులు నమోదయ్యాయని టీడీపీ అంటోందన్నారు. ఈ విమర్శలకు లేదు లేదు. కూటమి అధికారంలో వచ్చాకే రోజుకు సగటున 59 అత్యాచారాలు నమోదు అని వైసీపీ ప్రచారం చేస్తోందని షర్మిళ వెల్లడిరచారు. అంటే ఇద్దరి హయాంలో మహిళలు, చిన్నారులపై దాడులు పెరిగిపోతూనే ఉన్నాయన్న షర్మిళ. మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం గడిచిన 10 ఏళ్లలో సుమారు 2 లక్షల కేసులు నమోదు అయ్యాయంటే మహిళలకు భద్రత కల్పించడంలో మన రాష్ట్రం ఎక్కడుందో అర్థమవుతుంది అంటూ విమర్శలు చేశారు. ప్రభుత్వంలో ఎవరున్నా. క్రైమ్ రేట్ అరికట్టడంలో విఫలమయ్యాయి అంటూ విమర్శించారు. వైసీపీ, టీడీపీలు రెండూ దొందు దొందే అన్నారు. పైగా. ఒకరంటే, ఒకరని విమర్శలు చేసుకోవడం సిగ్గు చేటు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం అంటూ వ్యాఖ్యానించారు. ఏపీలో చట్టాలు పేరుకే తప్పా, సరిగా పనిచేయడం లేదని అన్నారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన నిర్భయ చట్టం, జగన్ హయాంలోని దిశ చట్టం ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. నిర్భయ చట్టం ప్రకారం మహిళలపై వికృత చేష్టలకు పాల్పడితే.. 40 రోజుల్లో కఠిన శిక్షలు అని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. అది కాదని దిశ చట్టం పేరుతో ప్రత్యేక చట్టం చేసిన జగన్ ఏం సాధించారని విమర్శించారు. ఈ చట్టం కింద మహిళలపై ఏవైనా నేరాలకు పాల్పడితే, కేవలం 20 రోజుల్లోనే ఉరి శిక్ష పడేలా చూస్తానంటూ జగన్ చేసిన హామీ ఏమైందని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజల చెవుల్లో క్యాలీఫ్లవర్లు పెట్టారని చట్టాలను మాత్రం అమలు చేయ లేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని చెరోసారి పాలించిన నేతలు. భద్రతకు పెద్ద పీట వేస్తున్నట్లు ప్రచారాలు చేసుకున్నారు కానీ, ఎక్కడా ఫలితం లేదని అన్నారు. గత 10 ఏళ్లలో ఏ ఒక్క నేరస్థుడికి ఈ చట్టాల కింద కఠిన శిక్షలు పడలేదని అన్నారు. కేసులను ఛేదించాల్సిన పోలీసుల్ని, రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సరిగా పని చేసుకోకుండా నాయకులు అడ్డుపడుతున్నారంటూ ఆరోపించారు.



## వార్తా సంస్థలకు... సోషల్ మీడియా చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. వార్తలు చదివే తీరు రోజురోజుకు మారుతోందని, ఈ క్రమంలోనే సాంప్రదాయ వార్తా సంస్థల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు మారిందని పేర్కొన్నారు. దీనివల్ల వార్తా సంస్థలకు నష్టం వాటిల్లుతోందన్నారు. వార్తల సేకరణ, జర్నలిస్టులకు శిక్షణ, వారికి వేతనాలతో పాటు సంబంధిత కంటెంట్ సదరు మీడియా సంస్థ బాధ్యత వహించడం వంటి వాటికి పెద్ద మొత్తంలో డబ్బు, సమయం ఖర్చవుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈవిషయంలో సంప్రదాయ మీడియాతో పోలిస్తే సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లకయ్యే ఖర్చు తక్కువన్నారు. అంతేకాదు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారానికి ఆస్కారం ఎక్కువ అని, దీనిపై చర్చ జరగాల్సి ఉందన్నారు. సామాజిక మాధ్యమాల్లో షేర్ అయ్యే సమాచారం కొన్నిసార్లు అల్లర్లు, సమాజంలో శాంతికి విఘాతం కల్పించిన ఉదంతాలూ ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తంచేశారు. అయితే, సదరు కంటెంట్‌కు సామాజిక మాధ్యమాలు బాధ్యత వహించడం లేదన్నారు. ఇలాంటి వాటిపై అప్రమత్తత అవసరం అన్నారు. అయినా, సంప్రదాయ మీడియాలానే సామాజిక మాధ్యమాలూ ఎందుకు బాధ్యత వహించకూడదు అని ప్రశ్నించారు. వినియోగదారులపై ప్రభావం చూపేలా కంటెంట్‌ను సోషల్ మీడియా అల్గారిథమ్ చూపించడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

## రామ్‌గోపాల్ వర్మకు బెయిల్ నిరాకరణ

మొదటి పేజీ తరువాయి...

కొట్టివేసింది ఏపీ హైకోర్టు. అరెస్ట్ పై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఈ నెల 11న కేసు నమోదైంది. 2024 మార్చిలో వ్యూహం సినిమా ప్రమోషన్ లో భాగంగా చంద్రబాబు, నారా లోకేష్, బ్రహ్మణి లపై అనుచిత పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ టీడీపీ మండల కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి మద్దిపాడు పోలీసులు హైద్రాబాద్ లో వర్మకు ఈ నెల 13న నోటీసులు అందించారు. ఈ నెల 19న విచారణకు రావాలని ఆ నోటీసులో కోరారు.

## రేప్ కేసులో నిందితుడైన సురేష్ కేటీఆర్ అనుచరుడే

మొదటి పేజీ తరువాయి...

మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు ఇప్పటికే 90 శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండిరగ్‌లో పెట్టింది. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు. ఓఆర్ఆర్ వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లై ఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి. కేంద్రమంత్రిగా సింగరేణి గురించి ఎందుకు ఆలోచించటం లేదు. మణిపూర్ ఘర్షణల గురించి ఈ కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడరని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో... ముగిసిన ప్రచార హోరు

మొదటి పేజీ తరువాయి...

విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంక దతారో చూడాలి. మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. విపక్షాల హయాంలో చోటుచేసుకున్న ఘటనలతో మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన భాజపా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. ముంబయి ఉగ్రదాడులు మొదలు కొవిడ్ కిట్ కుంభకోణం వరకు అనేక అంశాలను ప్రస్తావించింది. పాల్ఘర్‌లో సాధువుల హత్య, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీబీఐ విచారణ నిలివేసిన ఉద్ధవ్ ఠాక్రే, ముంబయి రైలు పేలుళ్లు, అంబానీ ఇంటికి బెదిరింపులు, అవినీతి ఆరోపణలతో పత్రికల్లో ప్రకటన ఇచ్చింది. ఇదే సమయంలో రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి సంబంధించి ఎంవీఏ కూడా ప్రకటనలు ఇచ్చింది. హిట్ అండ్ రన్ కేసులు, మహిళలపై నేరాలు, నెరవేర్చని హామీలు, శివాజీ విగ్రహం ఏర్పాటులో అవినీతి, ప్రభుత్వ నియామకాల వంటి విషయాలను పేర్కొంది. మహారాష్ట్ర వ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చింది. తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలో మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ప్రచార చివరి రోజు ఆయా పార్టీల అగ్రనేతలు ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ముంబయి బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు మహారాష్ట్ర నుంచి తరలివెళ్లాయని ఆరోపించారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, పుణె, అహిల్యానగర్‌లో ప్రచారం చేశారు. భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా. బేలాపూర్, అక్కల్‌కోట్‌లో, నితిన్ గడ్కరీ గోండియాన, నాగ్‌పూర్‌లలో సుడిగాలి పర్యటనలు చేశారు. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ బారామతితోపాటు అష్టి, ఫల్తాన్ ఇందాపుర్‌లలో ప్రచారం చేశారు.

## ఏపీలో శాంతి భద్రతలు మెరుగు పడ్డాయి

### మహిళలపై అత్యారాలు, వాడీవేడి చర్చ

### వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన హోంమంత్రి

**అమరావతి నవంబర్ 18(నిఘా న్యూస్):** ఏపీలో జగన్ ప్రభుత్వం కంటే ఈ ఐదు నెలల కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేటు చాలా తగ్గిందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఇది గుర్తించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయంలో శాసన మండలిలో మహిళల అత్యాచారాలపై వాడివేడి చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల మధ్య వాగ్వాదం మొదల్కెంది. ఈ విషయంపై హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గతం కంటే ఎంతో మేలన్నారు. శాంతిభద్రతలపై దృష్టి పెట్టామని అన్నారు. అయతే మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. దిశ చట్టం తీసుకొస్తారా, దిశ యాప్ కొనసాగిస్తారా లేదా అని వైసీపీ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ప్రశ్నించారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రి అనిత సమాధానం ఇస్తూ వైసీపీ ప్రభుత్వ పాలనలో చాలా లోపాలు ఉన్నాయని మంత్రి అనిత తెలిపారు. దిశ చట్టం లేదు. నిర్భయ చట్టం ఉంది. నిర్భయ కింద వైసీపీ ప్రభుత్వంలో కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఎందుకు నిర్మించలేదని వైసీపీ సభ్యులు నిలదీశారు. గంజాయి వినియోగం పెరగడంతో రాష్ట్రంలో నేరాలు పెరిగాయని మంత్రి అనిత వివరించారు. అయితే హోం మంత్రి అనిత వ్యాఖ్యలను వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందంటూ వైసీపీ నినాదాలు చేసింది. లా అండ్ ఆర్డర్ ఫెయిల్ కారణంతోనే నీలాంటి వారు సభకు వస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ఉద్దేశించి మంత్రి అనిత అన్నారు. తన సమాధానం వినటానికి దమ్ము, ధైర్యం కావాలని మంత్రి అనిత అన్నారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. తర్వాత ప్రశ్నకు వైసీపీ సభ్యులు సభలోకి వచ్చారు.

## మహారాష్ట్రలో... కోటీశ్వరులతో పేదలు పోటీ

**ముంబై నవంబర్ 18 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు చివరి రోజు కావడంతో కాంగ్రెస్ ప్రచారంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే ఎల్ఓపీ నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ మహారాష్ట్రలో ఇద్దరు కోటీశ్వరులతో పేద ప్రజలు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ధారావి మ్యాప్, గౌతమ్ అదానీ, నరేంద్ర మోడీల ఫొటోను ఆయన ఆవిష్కరించారు. అందులో మోడీ అంటే ఇదేనేమో ఒకటి ఉంటే మరోకటి సురక్షితం అని ఎద్దేవా చేశారు. ఏక్ హై తో సేఫ్ హై అనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నినాదం అని ఆరోపించారు. ఇక, మహారాష్ట్ర యువత ఉద్యోగాలలో కోత పెట్టేందుకు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే, వేదాంత ఫాక్స్‌కాన్ యువతకు ఉపాధిని కల్పిస్తుంది. కానీ దానిని మీ నుంచి దూరం చేశారు. టాటా ఎయిర్‌బస్ ప్రాజెక్ట్ వేలాది మంది యువతకు ఉపాధిని కల్పించింది.. ఇక్కడి యువత నుంచి మొత్తం ఐదు లక్షల ఉద్యోగాలు లాక్కుపోయారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక, దేశంలో ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పేదరికం, నిరుద్యోగం సమస్యలు ప్రధానంగా ఉన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. అలాగే, దేశంలో కులగణన అతి పెద్ద సమస్య 50 శాతం మంది దళితులు, ఆదివాసీలు ఉనప్పటికీ.. వారికి వ్యవస్థలో ఎటువంటి హక్కు లేదన్నారు. మేము దానిని మార్చాలనుకుంటున్నామన్నారు. ఇంకా ఆరోగ్య బీమా, నిరుద్యోగ భృతి, ప్రజలకు 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కావాలన్నారు. ఈ ప్రశ్నలకు బీజేపీ సమాధానం చెప్పలేక ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తోంది అని విమర్శలు గుప్పించారు. మా ప్రభుత్వం మహారాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుతుంది.. అందుకే ఉద్ధవ్, శరద్ పవార్ తో కలిసి నిలబడి పోటీలో నిలబడినట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.

## జనవరిలో పదవుల పందేరం

మొదటి పేజీ తరువాయి...



కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెట్కెర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి. మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.



నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని కాచ్ వార్ గ్రామంలో 167 జాతీయ రహదారిపై రైతులు వరి ధాన్యాలను ఆరవేయడం వలన వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లనే వరి ధాన్యాలు రోడ్డుపై ఆరవేస్తున్నారు. రోడ్డుపై దాన్యాలు ఆర వేయకుండగా చూడాలని అధికారులకు వాహనదారులు విజ్ఞప్తి చేశారు.

–నారాయణపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):

## అక్కినేని సుమంత్ కు ఘన సన్మానం



**ప్రొద్దుటూరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ప్రముఖ సినీ నటుడు అక్కినేని కుటుంబ కథానాయకుడు సుమంత్ ను సోమవారం కడపజిల్లా అక్కినేని అభిమాన సంఘం అధ్యక్షుడు నల్లం రవిశంకర్ ఘనంగా సన్మానించారు. హీరో సుమంత్ నటిస్తున్న నూతన చిత్రం 'మహేంద్ర గిరిలో వారాహి 'సినిమా షూటింగ్ గండికోట పరిసరాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ ను రవిశంకర్ మర్యాద పూర్వకంగా కలిసి అక్కినేని అభిమానులు నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లం రవిశంకర్, ఖలీల్, మనోహర్, సుదర్శన్, సాయి, బాలు, నవీన్, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసుల ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 1, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణిలో మొత్తం ఏడు మంది ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్ఐ, సిఐ లతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## మార్కెట్ చైర్మన్ పదవి భర్తీ చేయకుంటే ఉద్యమం

### ఉద్యమనేత అలిగే జీవన్



**నారాయణఖేడ్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని భర్తీ చేయకుంటే ఉద్యమం ఉద్రుతం చేస్తామని ఉద్యమనేత న్యాయవాది అలిగే జీవన్ ప్రకటనలో పేర్కొన్నారు. అలిగే జీవన్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడ్ అయినా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని నెలలు గడుస్తున్న భర్తీ చెయ్యకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు ఎస్సీలు గుర్తుకు వస్తారు గెలిచిన తర్వాత ఎస్సీలు గుర్తుకురారని తీవ్ర ధ్వజమెత్తారు కాంగ్రెస్ పార్టీ కోసం తాతల నాటి నుండి ప్రాణాలను సైతం త్యాగం చేసిన కార్యకర్తలు ఉన్నారని వాళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అత్యధిక జనాభా కలిగిన ఎస్సీలలో ఇప్పటివరకు ఒక్క నాయకుడు లేడా దీనికోసం ఇన్ని రోజులు ఎందుకు ఆలస్యం అవుతుందో వెల్లడించాలి. దళితులంటే ఇంత చిన్న చూపా దళితులను నిర్లక్ష్యం అవమానించిన ప్రభుత్వాలను గద్య దించిన చరిత్ర దళితులకు ఉన్న చరిత్ర మర్చిపోవద్దని హెచ్చరించారు ఈనెల 25 లోపు అభ్యర్థిని ప్రకటించకుంటే ఉద్యమ కార్య చరణ ప్రకటించి ఉద్యమ ఉధృతం చేసి ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు దీనికి బాధ్యత స్థానిక ఎంపీ.సురేష్ కుమార్ శెట్కార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి బాధ్యత వహించాలని, అలిగే జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏడీఈ ని కలిసిన బీజేపీ కార్పొరేటర్



**గడ్డి అన్నారం, నవంబర్ 18 (నిఘా న్యూస్):** సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని గడ్డి అన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం శంతినగర్ కాలనీ వాసులతో కలిసి అస్మన్ ఘడ్ ఏ డీ ఈ వినోద్ రెడ్డిని కలిశారు. కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలపై వినతిపత్రంఅందజేశారు. సమస్యలపైతగిన చర్యలు తీసుకుంటామని ఏ.డీ.ఈ.సానుకూలంగా స్పందించినట్టు కార్పొరేటర్ తెలిపారు.

# న్యూ రామ్ నగర్ లో రోడ్లు తవ్వి వదిలేశారు

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేవైఎం నేతలు



**చిలుకానగర్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్లోని పలు కాలనీలో రోడ్లు అద్వాన్నంగా మారాయని, ప్రాంతాల్లో రోడ్లు తవ్వి వదిలేసారని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. న్యూ రామ్ నగర్ కాలనీ మహిళలు, బీజేవైఎం చిలుకానగర్ డివిజన్ యువ నాయకులు రాచకొండ శివకుమార్ బిజెపి మహిళా నేతలు మాదవేణి మమత ల ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. న్యూ రామ్ నగర్ కాలనీ మహిళలు చిల్కానగర్ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని న్యూ రామ్ నగర్ కాలనీ లో నూతన రోడ్లు అనుమతులు ఉన్న నిర్మాణం చేయడం లేదని పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో చాలా కాలనీల్లో రోడ్లు తవ్వి వదిలేశారని అందువలన గుంతలు ఏర్పడి ప్రయాణికులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లు పూర్తిగా ధ్వంసమైన బాగలేనిచోట రోడ్లను వేయడం లేదని కనీస మరమ్మతులు చేపట్టక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని రాచకొండ శివకుమార్ తెలిపారు. న్యూ రామ్ నగర్ కాలనీ లో పరిధిలో డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉందని ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందిని కొన్ని బస్తీల్లో తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుందిని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ రామ్ నగర్ కాలనీ మహిళల ప్రీతి, ఉపేంద్ర, గౌతమి సాత్విక, షేక్ హసీనా జలమ్మ షేక్ సోకరబీ లతా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం

- ప్రాధమిక సభ్యత్వంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలి
- వాడవాడలా సిపిఐ వందేళ్ల ఉత్సవాలు జరపాలి
- సిపిఐ నేతలు జమ్మల జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు



**మధిర, నవంబర్ 18 (నిఘా న్యూస్):** పేద ప్రజలు, కష్టజీవులు,కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు పునరుద్ఘాటించారు.సోమవారం మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ కార్యాలయం అజయ్ భవనం వద్ద పార్టీ కౌన్సిల్ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జమ్ముల జితేందర్ రెడ్డి,బెజవాడ రవిబాబు మాట్లాడారు. సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు.ఈ ఏడాది డిసెంబర్ 26నాటికి సిపిఐ వందేళ్ల వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఉత్సవాలని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని,పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించడంతోపాటు అమరులకు ఘన నివాళులర్పించాలని సూచించారు. అలాగే పార్టీ సభ్యత్వ సేకరణను వేగవంతంగా పూర్తి చేసి పార్టీ వంద వసంతాల ఉత్సవాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్ సమావేశం హాజరైన సభ్యుల్లో 40 మంది పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు రహీం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు,సిపిఐ మడపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, సిపిఐ మండల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, పున్నవెల్లి అప్పారావు, జల్ల బ్రహ్మం, ఎస్ కే.కొండ తదితరులు పాల్గొన్నారు.

# శానిటరీ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలి




### ఆరవ రోజు అర్ధనగ్నంగా నిరసన

**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సానిటరీ మేస్త్రులను విధుల్లోకి తీసుకోవాలని, లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు అధ్యక్షుడు కె.వేణుగోపాల్ రావు మున్సిపల్ అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. మున్సిపల్ సానిటరీ మేస్త్రీలు,పారిశుధ్య కార్మికులు ఆరు రోజుల నుంచి సమ్మెలో ఉన్న మున్సిపల్ కమీషనర్, హెల్త్ ఆఫీసర్ స్పందించకుండా ప్రజల ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా పనిచేస్తున్నారు. కార్మికులపై రాజకీయ కక్ష సాధింపులు విడనాడి విధుల్లోకి తీసుకోవాలని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర అర్ధనగ్నంగా ఆందోళన చేశారు. మా సమస్య పరిష్కారం చేసి ముగ్గురు శానిటరీ మేస్త్రిలు అయినటువంటి పెదాలపు మోహన్ కృష్ణ, అల్లు ఉపేంద్ర, పెసల. రాములను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రుల సంఘం నుండి అధ్యక్షుడు ముద్దాడ రామారావు అల్లు. రవి మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్ధ సారథి, ఆర్.గణేష్, డి.రమణ, రసూల్, సోగ్గాడు, అర్జీ.గణేష్, సురేష్, తిరుమల రావు, సూర్య కల, సీతమ్మ, అర్జీ లక్ష్మి, సరస్వతి సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు ఎస్పీగా కె.వి.రమణ బాధ్యతలు

### స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా జి.సీతారామారావు



**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ అదనపు ఎస్పీ (అడ్మిన్) గా కెవి.రమణ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ గా బదిలీపై వచ్చారు. అదేవిధంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా జి .సీతా రామ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా స్వీకరించిన కెవి రమణ,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జి.సీతా రామ రావు ఇరువురు బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు.జిల్లా పోలీసు కార్యాలయ పనితీరును పర్యవేక్షించాలని, కార్యాచరణతో ఎటువంటి కాలయాపన లేకుండ పోలీస్ సిబ్బందికి సంబంధించి పెండింగ్ ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కెవి రమణ వారిని పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను, పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బిటెక్ విద్యార్థులు టెక్నాలజీ పెంపొందించు కోవాలి

**ప్రొద్దుటూరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** బిటెక్ విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీ పెంపొందించుకోవాలని సివిల్ హెచ్ఓడి సురేష్ బాబు తెలిపారు. సోమవారం సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ సివిల్ విద్యార్థిలకు మైలవరం నీటిపారుదల శాఖ ఏఈఈ సుబ్బారావుచే అడ్వాన్స్ కాంక్రీట్ మెటీరియల్స్ విత్ అసోసియేషన్ ఆఫ్ ఏసిసిఈ అనే అంశంపై ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఎక్స్ పెర్ట్ టాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు నూతన కాంక్రీట్ పద్ధతులు, టెక్నాలజీ,వాటి స్ట్రెంత్, సివిల్ ఇంజనీరింగ్ లో ఉద్యోగ అవకాశాలు గురించి అవగాహనా కల్పించారు. సివిల్ హెచ్ఓడి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీ పెంపొందించుకుంట భవిష్యత్తులో వినియోగించుకోవాలని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్




ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చందాపురంలో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నియోజక వర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం అల్వాల్ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా చందాపురం కాలనిలో 32 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, స్థానిక కార్పొరేటర్ విజయ శాంతిరెడ్డి తో కలిసి ప్రారంభించి కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టిగా తీసుకురాగా వాటిని పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ యంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, బల్దియా డిఈ ప్రశాంతి, ఎఎంహెచ్ఓ రజనీ, వర్క్ ఇన్స్పెక్టర్ రామరాజు కాలనీ అధ్యక్షుడు సీతారాం, శ్రీనివాస్ వివన్ రాజు శరణగిరి ప్రేమ్ సతీష్ సాజిద్, జావేద్ అఫ్జల్ తదితరులున్నారు.

## పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించండి




**నారాయణపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పులి మామిడి గ్రామంలో ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాలలో 23 విద్యార్థులు,ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటున్నారు. ఈ పాఠశాలలో బాత్రూంలో లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఉపాధ్యాయులు పలుమార్లు మండల అధికారి దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. కాలకృత్యాలకు వెళ్లవలసిన అవసరం వస్తే అడవికి వెళ్లవలసిన అవసరం వస్తుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తపరిచారు. సంబంధిత అధికారులు త్వరలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

### పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం, సోమవారం జరిగిన గ్రూప్– 3 పరీక్షల నిర్వాహణకు ఆయా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం పరీక్షల నిర్వహణను పూర్తిచేశారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు కొత్తకోట, వనపర్తి సమీపంలోని విద్య సంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూశామన్నారు. పరీక్షలు పూర్తి అయిన తర్వాత పరీక్షల నిర్వహణ అధికారుల సూచన మేరకు అవసరమైన సామాగ్రితో పాటు, జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి అవాంచీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగడానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నందున ఎస్పీ అభినందించారు. ఎస్పీతో పాటు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, వనపర్తి సీఐ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన ఐఏఎస్ సిహెచ్ ప్రియాంక



**కాప్రా, నవంబర్ 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులను నియమించింది. అందులో బాగంగా ఎల్ బి నగర్ జోన్ పర్యవేక్షకులుగా డిప్యూటీ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఐఏఎస్ అధికారి సిహెచ్ ప్రియాంక పర్యవేక్షిస్తున్నారు. సోమవారం కాప్రా సర్కిల్ పరిధిలో ఆమె పర్యటించారు. మల్లాపూర్ డివిజన్ భవాని నగర్, ఎస్ వి నగర్ లో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఈ సందర్భంగా ఆమె పరిశీలించడం జరిగింది. ఈ సందర్భం గా అధికారులకు సిబ్బందికి పలు ఆమె సూచనలు చేసారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ కే ఆనంద్, బిల్ కలెక్టర్ ముకేశ్, ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




ఉప్పల్ మెట్రో స్టేషన్ నందు టి.పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి కొత్త కిషోర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి, టి.పాయింట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి నరేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ఒజీతు పాల్గొన్నారు.

*-ఉప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):*

## ఈనెల 26న రాజ్యంగ దినోత్సవం

### వాడ వాడలా జరుపుకోవాలని వినతి

### రాజ్యంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపు



**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం జయప్రదం చేయాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక పిలుపునిచ్చింది. సోమవారం టెక్కలి అంబేద్కర్ జంక్షన్ లో రాజ్యంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు నవంబరు 26న జరుగు కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బై ఏడేళ్ల స్వాతంత్ర భారతావనికి ప్రస్తుత పాలకుల ఏలుబడిలో ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి, సామాజిక న్యాయానికి, ప్రమాదం పొంచి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సమీక్ష పేరుతో రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని, ధర్మాన్ని, ప్రస్తుత పాలకుల చేరిపివేయాలని చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి పార్లమెంటరీ విధానాన్ని రూపుమాపి కేంద్రీకృత ఆర్థిక తరహా పాలన స్వతంత్ర దేశంలో ప్రవేశపెట్టాలని తాజాగా పాలకుల పావులు కదుపుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ హక్కులు పరిరక్షణ వేదిక నాయకులైన కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకరవు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోత ధర్మారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు రాము, వెంకటరావు లక్కోజి కేశవరావు, తులసి ఇందిరమ్మ, వెంకటమ్మ, సిమ్మమ్మ, జడ్డెమ్మ సాయమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు నాయకులు అధైర్య పడొద్దు

### వైఎస్ఆర్సీపీ టెక్కలి ఇంచార్జీ పి.తిలక్




**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** కూటమి నాయకులు బరితెగించి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడవద్దని పార్టీతో పాటు తాను ప్రతిఒక్కరికీ అండగా ఉంటానని టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదులతో టెక్కలికి చెందిన 25 మంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలకు పోలీసులు 41ఎ నోటీసులు ఇవ్వడంతో ఆ నాయకులు కార్యకర్తలను తిలక్ సోమవారం కలిసి ధైర్యం చెప్పారు. ఎవరు అధైర్య పడవద్దని ప్రతీ కార్యకర్తకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింగ నాథ్ సాబ్ తో,అట్ల. రాహుల్, బమ్మిడి తులసీరావు,కే జీవన్, బెండి ఉదయ్, చింతాడ బాలకృష్ణ, దాసరి మదీన్, రమణ బాబు,బొడ్డ రాజేష్, భుజంగరావు, పాపారావు, నందిగామ ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి,సర్పంచ్ పోలాకి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమాన తప్పదు

### సీసీ కెమెరాలు, హెచ్చరిక మైకులతో ఏరియా అనుసందానం



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి లో బహిరంగ చెత్త వేస్తున్న ప్రాంతంలో చెత్త వేయకుండా నూతన విధానంమైన సిసి కెమెరా, మైకు అనౌన్స్ సౌండు ద్వారా హెచ్చరిక చేస్తూ వేయి రూపాయల జరిమానా విధించ బడునని తెలుపు తూ ఆ ప్రాంతాన్ని అనుసందానం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది. మల్కాజిగిరి సర్కిల్ అనంత సరస్వతీ నగర్ కాలనీలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు 10 వేలతో కెమెరాలు, మైకు ఏర్పాటు చేసినందుకు అభినందనలు చెప్పారు. శానటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ అభినందనలు చెప్పారు. వారు మాట్లాడుతూ కాలనీ సంఘాల వారు ముందుకు వచ్చి నూతన విధానాలతో కాలనీల్లో చెత్త పాయింట్స్ రహితంగా మార్చుకోవాలన్నారు. పారిశుధ్యం మేరుగు పరిచేందుకు జీహెచ్ ఎంసీ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి అనంత సరస్వతీ నగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సత్తయ్య గౌడ్ జాంట్ సెకరేటరీ, వెంకటరత్నం, శ్రీకాంత్ రెడ్డి, మార్కనండయ్య శ్రీనివాస్ కుమార్ శానిటరీ సూపర్వైజర్, పద్మ,యాదగిరి జవాన్ తదితరులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మార్మోగిన ప్రొద్దుటూరు

### వేకువ జాము నుండే పోటెత్తిన భక్తులు

**ప్రొద్దుటూరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** రుద్రా...నీలకంఠ... పాహిమాం.. అంటూ ప్రొద్దుటూరు శైవాలయాలు సోమవారం మార్మోగాయి. శివ దేవునికి ప్రీతికరమైన కార్తీక మాస తొలి సోమవారం సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు శైవాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. అగస్త్యేశ్వరాలయంలో.. పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో సోమవారం ఆలయ మూల విరాట్టులైన అగస్త్యేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, అయ్యప్ప స్వామికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. విశేష పూజలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, కేదార నోములు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో పట్టణంలోని పెన్నానది తీరాన వున్న రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస తొలి



సోమవారం సందర్భంగా ఆలయ మూలవిరాట్టులైన రామలింగేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, వీరభద్ర స్వామికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు. సత్యనారాయణ స్వామి ఆలయంలో వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక సోమవారం సందర్భంగా విశ్వేశ్వర స్వామికి, చాముండేశ్వరి దేవికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థంలో ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు. అమృతేశ్వరాలయంలో పెన్నానది ఒడ్డున వున్న అమృతేశ్వరాలయంలో సోమవారం కార్తీక సోమవారం సందర్భంగా అమృతేశ్వర స్వామికి, పార్వతీ దేవికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు. బొల్లవరంలో.. పట్టణంలోని బొల్లవరంలో, బుడ్డాయపల్లెలో వున్న పార్వతీ పరమేశ్వరాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు.


# పల్లవి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**బోడుప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్ మైత్రేయం అనే పేరుతో పాఠశాల 11వ వార్షిక దినోత్సవాలు అతి పెద్ద వేదికపై ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టరు జయప్రకాశ్ నారాయణ్, పాఠశాల చైర్మన్ కొమరయ్య, పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధ, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ హాజరయ్యారు. కార్యక్రమమును ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభించి అతిథులను సత్కరిస్తూ స్వాగతం పలికారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన యోగ, కురుక్షేత్ర సంగ్రామ ఘట్టాలు, వివిధ దేశాల వేషధారణ, సంస్కృతులను వ్యక్తపరిచేలా ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ విద్యార్థులు గురువుల పట్ల ప్రవర్తించవలసిన తీరును గురించి , గురువుల నుండి జ్ఞాన సముపార్జన విషయంలో మెలుకువల గురించి వివరించారు. తల్లిదండ్రులకు, గురువులకు విధేయుడై ఉంటూ నైతిక విలువల పట్ల భాధ్యత కలిగి ప్రవర్తించగలిగిన విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా రాణించ గలుగుతారని వివరించారు. విద్యా విధానంలో తల్లిదండ్రులు ఆలోచనలో మార్పు రావాలని తెలియజేశారు. దీని ద్వారా విద్యార్థిల వికాసం ఎంతో చూడవచ్చునని తెలియజేశారు. విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ముందుకు వెళ్ళి ఉన్నత




శిఖరాలను చేరుకోవాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ వివిధ రంగాలలో అభివృద్ధికి అవకాశాలను కల్పించేలా పాఠశాలలో విద్యావిధానం, శిక్షణ రూపొందించ బడినదని తెలియజేశారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుటలో తమ పాఠశాల ముందంజలో ఉందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలలో నిలిచిన చిన్నారులను, ఉపాధ్యాయులను వేదిక పైన సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులో అగ్ని ప్రమాదం




**ఉప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ న్యూ శాంతి నగర్ లోని దీపిక మెడికల్ షాప్లో షార్ట్ సర్క్యూట్లో అగ్ని ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో మెడిసిన్స్ పూర్తిగా దగ్ధం అయ్యాయని బాధితులు వాపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మంటలను ఆర్పేశారు. దాదాపు రూ. 10 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ప్రాథమిక దర్యాప్తులో అంచనా వేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉసిరి చెట్టు కింద మహిళల వన భోజనం



**ఉప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** సౌత్ స్వరూప్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయం ఉసిరి చెట్టు కింద మహిళలు కార్తీక మాస వనభోజనాన్ని వండుకొని ప్రసాదాన్ని స్వీకరించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, అనిత, పద్మ భాగ్యలక్ష్మి, కవితా శాస్త్రి, పద్మ రమాదేవి తదితర మహిళలు పాల్గొని కార్తీక మాస వన భోజనం విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి




ప్రజావాణిలో సిపిఐ సిపిఎం నేతల విజ్ఞప్తి

**బోనకల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** గూడు పేదల చిరకాల కల అని, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేసి పేదలను అదుకోవాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారి సురేష్ లు ప్రజావాణిలో సోమవారం ప్రత్యేక అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన దశాబ్ద కాలంలో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కు చెప్పిన తీరు, వాస్తవానికి పొంతన లేదని అన్నారు. నేటి ప్రజాపాలన ప్రభుత్వముగా చెప్పుకునే ప్రభుత్వం దీపావళికి ఇండ్లకు ముగ్గులు పోస్తామని, పేదలకు దీపావళి కానుక ఇస్తామని, ఈ నెల 5, 6 తేదీల నుంచి దరఖాస్తులను స్వీకరించి గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపికచేస్తామని మభ్యపెడుతూ పేదలను మనోవేదన గురి చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివిధ సందర్భాల్లో చెప్పిన మాటలు నీటి మీద రాతలు గానే ఉన్నాయని, ఆచరణ మాత్రం శూన్యమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా, దీపావళి పండుగ పదిహేడు రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం ఓ కొలిక్కి రాలేదని అవేదన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ఏడు నెలలు పూర్తయి, ఎనిమిదో నెల నడుస్తున్నా ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వం, నేటి ప్రజాపాలన ప్రభుత్వము ఇళ్ల మంజూరులో చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని, లేనియెడల పేదలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, సిపిఎం నాయకులు చింతల ఏడుకొండలు, సిపిఐ యూత్ నాయకులు జి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీప్స్ డేటా ఎంట్రీ కేంద్రాన్ని సందర్శించిన సరోజ



**కాప్రా, నవంబర్ 18 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం అయిన విషయం తెలిసినదే. ఈ సందర్భంగా వార్డ్ ఆఫీస్ సైనిక్ పురి షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీప్స్ సర్వే ఫార్మ్స్ డేటా ఎంట్రీ సెంటర్ ను జీహెచ్ఎంసి అడిషనల్ కమీషనర్ సరోజ సందర్శించారు. వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయరాజు సమక్షంలో డేటా ఎంట్రీ తీరును ఆమె పరిశీలించడం జరిగింది. సీప్స్ సర్వేలో సేకరించిన దరఖాస్తులను ఈ సందర్భంగా పరిశీలించారు.

## మొబైల్ ఫోన్లను అప్పగించిన ఎస్ఐ



**పెబ్బేరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మడం తాండ గ్రామానికి చెందిన తులసన్న, పెబ్బేరు పట్టణానికి చెందిన ఎండి సలీం వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సోమవారం బాధితులకు అందజేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడం తాండ గ్రామానికి చెందిన తులసన్న, పెబ్బేరు పట్టణానికి చెందిన ఎండి సలీం దాదాపు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్లను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఆర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కోరారు. మొబైల్ తిరిగి తమ చేతికి వచ్చినందుకు సిఈఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని తిరిగి మొబైల్ ను ఎస్ఐ చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళల హక్కుల పై ప్రతి ఒక్కరూ పోరాడాలి




### మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి

**పెబ్బేరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మహిళల హక్కులపై ప్రతి ఒక్కరు పోరాడాలని మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగిన మహిళ సాధికారత కేంద్రం అండగా ఉంటుందని మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి అన్నారు.సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెబ్బేరు పట్టణ కేంద్రంలో మహిళ సాధికారత కేంద్రం, సభ్యులు మహిళా సంఘాల సభ్యులతో సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి కేంద్రం సేవలు, మహిళ సాధికారత, మహిళ చట్టాలు గృహ హింస చట్టం, పని చేసే చోట లైంగిక వేదింపులు చట్టం, బాల్య వివాహాలు, పలు పథకాల గురించి కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత మహిళా సంఘాల సభ్యులకు అందరికీ బాధ్యత ఉందని అన్నారు. బాల్య వివాహాలతో ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తాయని చెప్పారు. చిన్నతనంలో గర్భం దాల్చడం వల్ల ఒక్కోసారి తల్లి ప్రాణాలకు ముప్పుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం సభ్యులు సలోమి, రాధా, మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి,బ్యాంకు మేనేజర్ శ్రావణ్,ఫీల్డ్ ఆఫీసర్ నోవా తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కలిసారు. నగరం లో ప్రతి ఆలయానికి పోలీస్ బందోబస్తు కల్పించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

*-సికింద్రాబాద్, నవంబర్ 18 (నిఘా న్యూస్):*

## నేడు విద్యుత్ అంతరాయం



**మేడ్చల్, నవంబర్ 19 (నిఘా న్యూస్):** నేడు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు వరకు 11కేవి ఎన్జీవో కాలనీ 33/11 మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో చెట్ల కొమ్మల నరికివేత, విద్యుత్ మరమ్మతులు కారణంగా విద్యుత్ సప్లైలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏ ఈ తెలియజేశారు. 33/11కేవి సబ్ స్టేషన్ లోని ఎన్జీవో కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ, కిష్టాపూర్ రోడ్, ఏజీఎస్ డెవలపర్స్,పోలీస్ స్టేషన్ ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏ ఈ కోరారు.

## సత్యసాయి కాలనీలో భారీగా గుట్కా స్వాధీనం



**నారాయణపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీకి చెందిన పూరి శ్రీధర్ రేకుల షెడ్డులో పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను (విమల్, సాగర్) లను నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నిందితులను విచారించగా అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 6,80,460 రూపాయలు ఉంటుందని, గుట్కా సంచులను పోలీస్ స్టేషన్కు తరలించి పూరి శ్రీధర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించినటువంటి గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, ప్రజలకు అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఈడబ్ల్యూఎస్ విధానాన్ని పరిశీలించాలి




**వలిగొండ, నవంబరు 18 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో సోమవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతుల గురించ ఈడబ్ల్యూఎస్ ద్వారా బీసీ విద్యార్థులు ఎంతో మంది ఉద్యోగ పరంగా, విద్యాపరంగా నష్ట పోతున్నారు. కావున బీసీ కమిషన్ ద్వారా ఈడబ్ల్యూఎస్ విధానాన్ని పునర పరిశీలన చేయాలని పాలకూర్ల వెంకటేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన వేములవాడ బిఆర్ఎస్ నేతలు




**వేములవాడ, నవంబర్ 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలఅధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుడిసె శంకరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం సత్యం, కొట్టే గంగాసాగర్, గుడిసె రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో సోమవారం వట్టెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రూరల్ మండల ఇంచార్జి ముష్కం శ్రీనివాస్ ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ముష్కం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, ప్రజా పాలన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ముష్కం శ్రీనివాస్ తో పాటుగా కాసర్ల ఆనంద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సమన్వయ లోపం అంబర్పేట పై ఓవర్ కు శాపం

- జిహెచ్ఎంసి, ట్రాఫిక్, కాంట్రాక్టర్ మధ్య సమన్వయ లోపం
- అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో తీవ్ర జాప్యం
- శ్రీరమణ-చే నెంబర్ చౌరస్తా మార్గంలో రోడ్డు పనులు పూర్తయినా నో ఎంట్రీ ఎందుకు
- అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై సర్వత్రా నిరసన వెల్లువ

**అంబర్ పేట్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ట్రాఫిక్ పోలీస్ అధికారులు, అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ కాంట్రాక్టర్ లా మధ్య సమన్వయ లోపం కారణంగా వాహనదారులు నరకం చవిచూడాల్సి వస్తుంది. గత ఆరేళ్లుగా ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్త నడకగా సాగుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా నిర్మాణంలో భాగంగా గత గత ఏడాదిన్నర కాలంగా శ్రీరమణ చౌరస్తా నుండి చే నెంబర్ చౌరస్తా వరకు రోడ్డును పూర్తిగా మూసివేశారు. దీంతో వాహనదారులు అలీ కేఫ్ చౌరస్తా మీదుగా దూర ప్రాంతాల గుండా రాకపోకలు సాగించాల్సి దుస్థితి నెలకొంది. దీనిపై ఇటీవల నిఘా న్యూస్ లో వార్త కథనం ప్రచురితం కావడంతో స్పందించిన కాంట్రాక్టర్ శ్రీరమణ చౌరస్తా నుండి చే నెంబర్ చౌరస్తా వరకు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి రోడ్డు మార్గాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ ఈ మార్గంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను అనుమతించడం లేదు. దీనికి తోడు చే నెంబర్ చౌరస్తాలో సిగ్నల్ లైట్లు పనిచేయక పోవడం, అక్కడ బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనాలు యూ టర్న్ తీసుకుని సమయంలో ట్రాఫిక్ జాం






ఏర్పడుతుంది. అదేవిధంగా ఇదే చౌరస్తాలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వరద నీటి కాలువల పనిని పూర్తి చేసినప్పటికీ, గత నెల రోజులుగా ఫ్లైఓవర్ కాంట్రాక్టర్ తమ పని ఇంకా ఉందంటూ రోడ్డును తవ్వి భారీ గోతి తీసి వదిలి వేశాడు. ఈ పనుల జాప్యం కారణంగా వాహనాలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన చేస్తున్నారు. జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసులు, అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ కాంట్రాక్టర్ లా మధ్య సమన్వయ లోపం కారణంగానే పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని వారు ఆరోపిస్తున్నారు. ఒకరు పనులు చేపడుతుంటే మరోకరూ సహకరించడం లేదని, తద్వారా రోడ్డు పనుల్లో జాప్యం జరుగుతూ తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహన దారులు మండిపడుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

# అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**ప్రొద్దుటూరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారికి సహకరించడం ఆనందకరమని పట్టణానికి చెందిన త్రివిక్రమ్ రెడ్డి, అడ్వకేట్ పగిడి రఘునాథ రెడ్డి, కుడుముల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా పట్టణానికి చెందిన త్రివిక్రమ్ రెడ్డి తన సతీమణి ఉషారాణి జన్మదినోత్సవ సందర్భంగా, అడ్వకేట్ పగిడి రఘునాథ రెడ్డి తల్లి దండ్రులు రిటైర్డ్ జడ్జి పగిడి రంగారెడ్డి, రామలక్షుమ్మ జ్ఞాపకార్థం, కుడుముల ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ దాదాపు గత మూడు సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో దళితుడి భూమి కబ్జా

- హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్



**హన్మకొండ, నవంబర్ 18 (నిఘా న్యూస్):** కాజీపేట మండలం కుమ్మరి గూడెం గ్రామానికి చెందిన దళిత రైతు అరూరి కుమారస్వామి భూమిని అక్రమంగా కబ్జా చేసిన ఎర్రబెల్లి ఉపేందర్ రావ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోని భూ కబ్జాదారుడి నుండి దళిత రైతు భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భూమిని కబ్జాచేసి శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఉపేందర్ రావ్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి బాధిత కుటుంబంతో కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం నాడు డిబిఎఫ్ ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడికొండ రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 1354,1357 లలో 2-20 రెండు ఎకరాల ఇరవై గుంటల భూమిలో ఉపేందర్ రావ్ అతని అనుచరులు అక్రమంగా రోడ్లు, డ్రైనేజీ, నర్సరీ ప్రహరి గోడ నిర్మించి భూమిని కబ్జా చేయడం జరిగిందని, ఉపేందర్ రావ్ రాజకీయ అండదండలు, అదికారుల ప్రోద్బలంతో తన దళితుల భూములను అప్పనంగా కాజేసి కపిల్ హొమ్స్, ఉజ్వల పబ్లికేషన్స్ నిర్మాణం చేపట్టారని అన్నారు. దళిత రైతులకు సరైన కాగితాలు, తెలంగాణ పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న కూడా వీరు కావాలనే తప్పుడు పేపర్లు సృష్టించి దళిత రైతులను బెదిరింపులకు గురుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రైతు భూ బాధితుడు అరూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

### సైన్స్ ప్రదర్శనను ప్రారంభించిన ఎంపి
### 748 ఎగ్జిబిట్ల ఏర్పాటు పట్ల హర్షం



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మారుతున్న కాలానికి అనుగుణంగా మూఢనమ్మకాలు వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం అన్నపురెడ్డిపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పలువురు అధికారులతో కలిసి విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రయోగాలతో కూడిన స్టాళ్లను పరిశీలించారు. సేంద్రీయ సాగు, కోళ్ల పెంపకం, ఇంధన, విద్యుత్ పొదుపు సాగునీటి వనరుల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులు వివరిస్తుండగా.. ఎంపీ ఆసక్తిగా విని వారిని అభినందించారు.అనంతరం విక్రమ్ సారాభాయ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాంరెడ్డి ప్రసంగించారు. సైన్స్ ప్రాధాన్యం మరింతగా పెరిగిందని అందరూ శాస్త్ర పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను వినియోగిస్తున్నారని, రోబోటిక్ సర్జరీలు చేసే స్థాయికి ఎదిగామని తెలిపారు. సైన్స్ పై మక్కువ పెంచుకునేలా పిల్లల మనసులో ఇప్పటినుంచే బీజం వేయాలని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా మార్చేలా తీర్చిదిద్దుతామని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఆసక్తి, ఉపాధ్యాయుల కృషితో 748 ఎగ్జిబిట్లు రావడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ స్వరూపారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటాచారి, జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు,ఆళ్ల మురళి, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై ప్రివిలేజ్ మోషన్ హెచ్చరిక

### తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి



**తిరుపతి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే, కనీసం తీసుకోడానికి కూడా పోలీసులు ఆసక్తి చూపలేదని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జుగుప్సాకర పోస్టుల్ని సోషల్ మీడియాలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి నేతృత్వంలో ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం తిరుపతి ఎంపీ మీడియాతో మాట్లాడుతూ మహేశ్ అనే వ్యక్తి ద్వారా తమ నాయకులపై అసభ్య పోస్టుల గురించి తెలుసుకున్నామన్నారు. ఆ పోస్టులు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఫిర్యాదు చేయడానికి పోలీసుస్టేషన్‌కు వస్తే,దాదాపు 40 నిమిషాల సమయం అసలు పట్టించుకోలేదన్నారు. ఫిర్యాదుపై రిసిప్ట్ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థని శాంతిభద్రతల్ని కాపాడ్డానికి కాకుండా. ప్రత్యర్థుల్ని వేధించడానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రొటోకాల్‌ని పాటించని పోలీసులపై ప్రివిలేజ్‌మోషన్ మూవ్ చేయాల్సి వుంటుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుందని పోలీసుల్ని ఆయన హెచ్చరించారు.



కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసారు. దీనిపై స్పందించిన ఎండీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

*-కాప్రా, నవంబర్ 18 (నిఘా న్యూస్):*

## ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటాను

### మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ప్రజల మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ లేదని దశల వారిగా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజక వర్గం పర్యటనలో బాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధి మిర్జాలగూడాలో ఆర్ సి సి పైపుల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో 80 శాతం సర్వే పూర్తి


### తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి



**తూప్రాన్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వే 80 శాతం పూర్తయిందని తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టినటువంటి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో బాగంగా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ఇప్పటివరకు 80.24 శాతం సర్వే పూర్తి అయిందని తెలిపారు. తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో సర్వే చేయని కుటుంబాలు ఉంటే కమీషనర్ దృష్టికి తీసుకురాగలరని సర్వే చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. సర్వే నిర్ణీత సమయంలో అందరికంటే ముందుగా సర్వే పూర్తి చేసిన ఎన్యుమారేటర్ సుఖన్య అంగన్వాడి టీచర్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆద్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందించారు. డేటా ఎంట్రీకి కావాల్సిన సౌకర్యాలను ఆర్డిఓ పరిశీలించారు. ఈకార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, ఏఈ అనురాధ పలువురు పాల్గొన్నారు.

## శరణార్థులను ఆదుకోవడంలో ముందు ఉంటాను

### శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి





**తూప్రాన్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా శివంపేట మండలం ఆప్తులను శరణార్థులను ఆదుకోవడంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. కొంతన్ పల్లి గ్రామానికి చెందిన పెంటం లింగమయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని తక్షణమే వెళ్లి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మొండితనం వీడాలి

- విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- సీఎం వద్ద విద్యాశాఖ ఉన్నా ఫీజుబకాయిల విడుదలకి ఇంత నిర్లక్ష్యమా
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకి ఆటంకం కలుగుతుందని ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్లకోసం ఏ విధమైన ఇబ్బందులు పడుతున్నారో అదేవిధంగా ప్రైవేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో కళాశాలలను నిర్వహణ చేయలేమని దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజులు నిరవధిక బంద్ చేస్తే వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయక పోవడం మూలంగా ఇచ్చిన మాట తప్పారని అన్నారు. దీంతో రేపటి నుండి మళ్లీ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బంద్ నిర్వహిస్తామని పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుందన్నారు. ఓవైపు అనేక సెలవులు వల్ల ఇప్పుడిప్పుడే అకాడమిక్ తరగతులు సక్రమంగా జరుగుతూ కొన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఒకటి రెండు రోజుల్లో జరుగనున్నాయన్నారు. కొన్ని యూనివర్సిటీలో పరీక్ష ఫీజుల తేదీలు వచ్చాయని ఇప్పుడు బంద్ చేస్తే విద్యార్థులు చాలా నష్టపోతారని ప్రభుత్వం ఫీజు బకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని విడాలని రేవంత్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఫీజు బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని చెప్పారన్నారు. నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా పెండింగ్ ఫీజు బకాయిలు ఇవ్వకపోవడం సీఎం వద్ద విద్యాశాఖ ఉన్నా ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం నిర్లక్ష్యం సరికాదని ప్రభుత్వం వెంటనే విద్యార్థులు చదువులను వారి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల వారితో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచండి

### ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్



**సిద్దిపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ఇండియా) రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6వేల కు పెంచుతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే వికలాంగుల పించన్ పెంపుపై మాట్లాడక పోవడం భాదకరం అన్నారు. ప్రతి నెలలో సరైన టైంలో ఫించన్ అందక, ఫించన్ పెరగక దివ్యంగులు కష్టాల పాలు అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు డిసెంబర్ 3 న జరగబోయే ప్రపంచ వికలాంగుల దినోత్సవం రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని వికలాంగులకు ఆరు వేల పెన్షన్ పెంపు పై ప్రకటన చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఎన్ పి ఆర్ డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జెరిపోతుల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ఇంచార్జిగా పర్స ఆంజనేయులు ఎన్నికైయ్యరు. ఈ సదస్సులో నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య, కాత్యం బాలకృష్ణ, మేకల ఆండాలు, యాదగిరి, సైన్యం యాదగరి, అనిల్, బాను, రెడ్డబోయిన బాలరాజు, మంకిని లింగం, సాగర్, ప్రసాదు వికలాంగులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**వేములవాడ, నవంబర్ 18 (నిఘా న్యూస్):** వేములవాడ రాజరాజేశ్వర స్వామిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం, రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. వేములవాడకు విచ్చేసిన నరేందర్ రెడ్డి కి ఆలయ ఉద్యోగులు, అర్చకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేములవాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి,మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాజకీయాల్లో చదువుకున్న మేధావులు, విద్యావేత్తలకు అవకాశం కల్పిస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యావంతులు ఎన్నికల్లో గెలిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించ గలరని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ప్రత్యేక జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ప్రైవేటు ఉద్యోగులకు అన్ని రకాల వసతులతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకై కృషి చేస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల జారీ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఓటు నమోదు చేసుకుని పట్టభద్రులు నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ అవకాశమిచ్చిందని ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల వివిధ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రానున్న పట్టబద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు.

## వైద్య చికిత్సలో రోగ నిర్ధారణ పరీక్షలు కీలకం

### పాథాలజీ డాక్టర్.ఎం.లావణ్య



**వికారాబాద్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** నాడీ పట్టి రోగి ఆరోగ్యాన్ని పరీక్షించి, వైద్య సేవలు అందించాలంటే చిన్నపాటి వ్యాధులకు సైతం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే తరుణంలో నిరుపేద ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలతో ఆర్థిక భారం పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాల క్రితం తెలంగాణ టీ హబ్ డయాగ్నస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, అసోసియేట్ ప్రొఫెసర్ పాథాలజి డాక్టర్ ఎం.లావణ్య వెల్లడించారు. వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగి యొక్క రిపోర్టు ఫలితాలు నేరుగా రోగి ఫోన్ నెంబర్ కు మెసేజ్ రూపంలో 24 గంటల నుండి, మూడు రోజులలోపు సమాచారం అందుతుందని స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, (హెచ్ ఓ డి) హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్, ఎంబిబిఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాలిని ఆధ్వర్యంలో తనతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు నాణ్యత ప్రమాణాలతో కూడిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల సేవలు 24 గంటలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రోగికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తేనే వ్యాధి తీవ్రత ఎంత మోతాదులో ఉందో, ఏ వ్యాధి సోకిందో పక్కగా తెలుస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, బస్తీ దవాఖానలు, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల సూచనల ప్రకారం వ్యాధి అనుమానిత ప్రజల రక్తనమునాలను, తెమడ, మూత్ర నమూనాలు ల్యాబ్ టెక్నీషియన్లు సేకరించి వాహనం ద్వారా డయాగ్నటిక్ హబ్ కేంద్రానికి తరలించడం జరుగుతుందని గుర్తు చేశారు.

## ముఖ్యమంత్రి రాకకు ముమ్మర ఏర్పాట్లు

### వేములవాడలో వేగంగా సిద్ధమవుతున్న సభా ప్రాంగణం



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకకు వేములవాడ పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 20 వ తేదీన బుధవారం ఉదయం 09.15 గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 01.40 గంటల వరకు కొనసాగనుంది. ముందుగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ది పనులు ఇతర అంశాలపై అధికారులతో చరించనున్నారు. అక్కడి నుంచి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలిప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ ఆండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు.

## యాంటీబయాటిక్ అధికంగా వాడితే అనార్థాలు

### జిల్లా నాణ్యత ప్రమాణాల మేనేజర్ ఎస్.అనురాధ




**వికారాబాద్, నవంబర్ 12 (నిఘా న్యూస్):** యాంటీబయాటిక్ ఔషధాలను డాక్టర్ల సూచనల ప్రకారం కాల పరిమితిలో నే వాడాలని జిల్లా నాణ్యత ప్రమాణాల మేనేజర్ ఎస్. అనురాధ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశాల మేరకు వరల్డ్ మైక్రోబియల్ అవేర్నెస్ వీక్ అనుసరించి జిల్లా నాణ్యత ప్రమాణాల మేనేజర్ అనురాధ, డి పి హెచ్ ఎన్ ఓ చండీశ్వరితో కలిసి మోమిన్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాంటీబయాటిక్ ఔషధాలు అధికంగా వాడితే కలిగే అనారోగ్య పరిణామాలను గురించి ప్రజలకు వివరంగా వివరించి అవగాహన కల్పించారు. వినూత్న పద్ధతిలో రంగురంగుల ముగ్గులు వేసి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని పూడూరు, తాండూరు పట్టణ కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎన్కేతల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది యాంటీబయాటిక్ ఔషధాలను డాక్టర్ల సూచన ప్రకారమే వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఘనంగా కనకదాస జయంతి





**పలమనేరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** శ్రీ దాస శ్రేష్ట కనకదాస 537 వ జయంతి వేడుకలు పలమనేరులో ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కురబసంఘ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు.ఆ సంఘ నాయకులు నాగభూషణం కనకదాస పాత్రను గురించి వివరించారు. కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడుకు ఘన సన్మానం రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సుబ్రమణ్యం గౌడ్ ను ఆ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల నమ్మకాన్ని వమ్ము చేయక బీసీల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ మాజీ మార్కెట్ కమిటీ రామచంద్ర నాయుడుతో పాటు కురబ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడ్, ఈశ్వర్ గౌడ్, విశ్వనాథ్, చంద్రప్ప గౌడ్, సుబ్బు గౌడ్, రామచంద్ర, శేషు, గంటలప్ప గౌడ్ లతో పాటు పట్టణ నాయకులు గిరిబాబు, బ్రహ్మయ్య, నాగరాజు, శ్రీధర్, కిరణ్, అములు, లోకేష్, సుబ్బు,వెంకటరమణ, మురళీ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కౌన్సిలర్ భాస్కర చారి




**వరంగల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరం, ఎ.సి.రెడ్డి నగర్ మహిళ సమాఖ్య భవనంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో సోమవారం రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్ సి కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పి టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ శంబునిపేట బ్రాంచ్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 కాల్ చేస్తే ఫలితం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫిల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్,ముబీన్ ఖాన్, హైమావతి, సురేందర్, మహిళా సంఘ నాగమణి, జ్యోతి, తదితరుల పాల్గొన్నారు.

## వెన్నెల నియామకంపై కళాకారుల హర్షం



**వేములవాడ, నవంబర్ 18 (నిఘా న్యూస్):** వేములవాడలో కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి సేవారత్న అవార్డు గ్రహీత యేల్లా పోసేట్టి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథిఛైర్ పర్సన్ గా ప్రజాగాయకుడు ఉద్యమ జ్యోతి గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నలను నియమించడం పలువురు ఉద్యమకారులకు సంతోష కరమైన విషయమని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి సామాజిక న్యాయం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వారసత్వం నిలిపేల కృషి చేస్తుందని అమె సేవలు కళాకారులకు సంపూర్ణాంగా లభిస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళాకారులకు గుర్తిస్తున్నందుకు కళాకారులు హర్షం వెలిబుచ్చుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కళా కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ఉద్యమ కళా కారులకు గుర్తింపు కార్డులు జారీ చేసేలా వెయ్యి మంది కళాకారులకు ఉద్యోగం కలిపించేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ సంస్కృతి సారధి గా గుమ్మడి వెన్నలను నియమించిన సిఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారుల పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగా దీపోత్సవం



**వికారాబాద్, నవంబర్ 12 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని, అనంత గిరి జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు. మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. దీంతో అనంతగిరి దేవాలయ ఆవరణ అంతయు దీప కాంతులతో అందంగా ఆకర్షణీయంగా చూపరులకు కనువిందుగా కనిపించింది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు




**ఉప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎం.దేవి ప్రసన్నశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయంలో ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక వ్రతాలు వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సామూహిక వ్రతాలకు భక్తుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో జ్వాలా తోరణం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో శివపార్వతుల కల్యాణం, తులసి కల్యాణం, రుద్ర పాశు పత హోమం, స్వామి వారికి అభిషేకం, అర్చనలు, సాయంత్రం జ్వాలా తోరణం, స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవం



**రామంతపూర్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ లోని శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ, శిఖర, కలశ, ధ్వజ ప్రతిష్టా మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటి చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షుడు ఆవుల సుధాకర్, వర్కింగ్ ప్రసిడెంట్ యండపల్లి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల అనిల్ గౌడ్, కోశాధికారి ఎడమ నవీన్ రెడ్డి దేవాలయ ముఖ్య సలహాదారులు మహదేవభట్ల లక్ష్మణ ప్రసాద శర్మ, వైధిక కార్య నిర్వాహకులు కొడకండ్ల రాధాకృష్ణశర్మ, కూచి వంశీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 17వ తేది నుంచి 21 వరకు ఉత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. సోమవారం మహాస్నపనము, అన్నప్రసాద వితరణ, సాయంత్రం షడ్రోషకాల పూజలు, మంగళ నీరాజనముల, భగవన్నామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. 19వ తేదిన చండీ హోమం, 20వ తేదిన ప్రాసాదస్నపనం, ప్రాసాద వాస్తుంటే, రత్నకళాన్యాసములు, 21న శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ చే ప్రాణ ప్రతిష్ట ఉంటుందని తెలిపారు. 22న బోనాల ఉత్సవాలు, 23న ఫలహార బండి ఊరేగింపు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, పి శంకర్, దారం వెంకట్ గుప్తా, మల్లేష్ గౌడ్ రాజేంద్రప్రసాద్ తోట శ్రీనివాస్ లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎరువులను తనిఖీ చేసిన ఏవో



**బెల్లంకొండ, నవంబర్ 18 (నిఘా న్యూస్):** బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం గ్రామంలో ఎరువులు దుకాణాలు తనిఖీలో భాగంగా జిడి సి ఎం ఎస్, నాగిరెడ్డిపాలెంలో ఎరువుల నిల్వలను, కొనుగోలు బిల్లులు,అమ్మకం బిల్లులు పరిశీలించి నాణ్యత పరీక్షల నిమిత్తం మూడు రకాల ఎరువుల నమూనాలు స్థానిక వ్యవసాయ అధికారి డి. క్రిష్ణయ్య సేకరించడం అయినది. ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతునకు విధిగా బిల్లు ఇవ్వాలని బిల్లు పైన రైతు సంతకము, డీలర్ సంతకం ఉండాలని, ఎరువులు నిల్వ ధరల పట్టిక క్రమం తప్పక రాయాలని సూచించినారు. గరిష్ట చిల్లర ధరను మించి ఎరువులు అమ్మరాదు. ఎరువులు కొనుగోలు చేయి ప్రతి రైతు ఆధార్ తో డీలర్ ను సంప్రదించి ఎరువులు కొనుగోలు చేయాలని సూచించినారు. డి ఏ పి, యూరియా,పోటాష్ మరియు కాంప్లెక్స్ ఎరువులైన 20-20-0-13,14-35-14, తదితర ఎరువులు రైతుల అవసరానికి సరిపడా నిల్వలు మండలంలో ఉన్నట్లుగా తెలపడం జరిగింది.



మల్కాజిగిరి సర్కిల్ మున్సిపల్ వర్కర్స్ (సిఐటియు) అనుబంధ యూనియన్ అధ్యక్షుడుగా బంగారు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక నాగరాజు ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.

*-మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):*

## ఆమ్ వ్రెస్లింగ్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్





**చిలుకానగర్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని ద శార్క్ జిమ్ ఫిట్నెస్ సెంటర్ లో ఉప్పల్ ఆమ్ వ్రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆమ్ వ్రెస్లింగ్ పోటీలను ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత లాంచనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని ఇలాంటి ఆమ్ వ్రెస్లింగ్ పోటీలలో గెలుపు ఓటమిల కంటే స్నేహ పూర్వక వాతావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సుమారు వంద మంది పోటీదారులతో ఆమ్ వ్రెస్లింగ్ పోటీలను ఏర్పాటు చేసిన ఆమ్ వ్రెస్లింగ్ అసోసియేషన్ సభ్యులు ఎండి.హైదర్, మురలీధర్, సయ్యద్ ఖలీద లను కార్పొరేటర్ గీత అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ నాయకులు వీబీ నరసింహ,కాకుండా జగన్ ఫోటో బాలు సబర్ పాషా గఫూర్ మక్దూమ్, గౌస్, హనీఫ్,రఫీ, సముల్లా,మునేర్, మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**సిద్దిపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి స్వీకరించిన పిర్యాదులను ఉద్దేషించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనీ వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చుకొని వస్తారని, వారి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన మొత్తం 48 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా అధికారులు ప్రజావాణికి విధిగా హాజరు కావాలని అనుమతి లేనిదే గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

### 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమం డివిజన్ లోని కొన్ని ఇండ్ల వద్దకు ఎన్యూమరేటర్లు రానందున ప్రజలు ఎప్పుడు వస్తారోనని ఎదురు చూస్తున్నారని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్లో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎన్యూమరేటర్ చేపట్టుతున్న సర్వే ను కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. కొన్ని ఇండ్లకు స్టిక్కరింగ్ చేపట్ట లేదని సర్వే కూడా నిర్వహించనందున ప్రజలు తమ కూలి పనులను వదులుకొని అయోమయం అవుతున్నారని సర్వే చేయని ఇండ్ల విషయాన్నీ అధికారులు స్పందించి వెంటనే ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్ లను పంపి సర్వే నిర్వహించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మంద నవీన్ లింగాల బాబు పసునూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కనిపించని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు

### ప్రజావాణిలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని పలు దీర్ఘ కాలంగా కొన సాగుతున్న ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. ప్రధానంగా సఫిలగూడ రైల్వే గేట్, ఉత్తమ్ నగర్, సఫిలగూడ కృపా కాంప్లెక్స్ తదితర మెయిన్ రోడ్లను మరమ్మత్తు చేయాలని అడిగారు. చాణక్య పూరి, ఇతర కాలనీ లలో ప్రభుత్వ స్థలాలను జియో టాగ్ చేసి, ప్రహరీ గోడను ఏర్పాటు చెయ్యాలన్నారు. ఓపెన్ స్థలాలలో శానిటైజేషన్, క్లీనింగ్ చేపట్టాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. గత ప్రజా వాణి లో లాగానే షరా మామూలుగా అధికారులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్నా.. మున్సిపల్ కార్మికుల బతుకు మారలేదు

### సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అధ్యక్షతన సోమవారం అంబేత్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మున్సిపల్ వర్కర్స్ జీవితాలలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదన్నారు. కార్మికుల ప్రధాన సమస్యలు చేస్తున్న డిమాండ్స్ ను వివరించారు. మున్సిపల్ వర్కర్స్ ను పర్మనెట్ చేయాలని, కనీస వేతనం 26 వేల ఇవ్వాలి, కారుణ్య నియామకాలు వేంటనే చేయాలి, పని భారం పెరిగినది, కొత్తగా మున్సిపల్ వర్కర్స్ ను తీసుకోవాలన్నారు. కార్మికులందరికి (11 రకాల)కిట్స్ ఇవ్వాలి, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ ఉపాధి, భద్రత కల్పించాలి. కార్మికులకు హెల్త్ కార్డు జారీ చేయాలి. ఈఎస్ఐ డిస్పెన్సరీలో డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. పండుగ సెలవులు అమలుచేయాలి. కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా ఉంటుందని పాలడుగు సుధాకర్ పేర్కొన్నారు. అనంతరం సిఐటియు మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పనిచేస్తుందన్నారు. మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు యూనియన్ గత 20 సంవత్సరాలుగా అనేక ఆందోళన, పోరాటాలు చేసి కొన్ని హక్కులను సాధించుకోవడం జరిగింది అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు తప్ప మరొక మార్గం లేదన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ నాగరాజు మాట్లాడుతూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్, అధ్యక్షుడుగా బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులు జె.వెంకన్న, బి.అనురాధ, ఎస్.అంజమ్మ, కార్యదర్శి కొలిపాక నాగరాజు, సహాయ కార్యదర్శులు ఆర్.రేణుక, మహేష్, రేణుక,సంయుక్త కార్యదర్శిలు బి.స్వర్ణలత, ఎస్.నర్సింగరావు, కృష్ణ, ఎం.పద్మ, కోశాధికారిగా పి.కిషోర్ కుమార్, కమిటీ సభ్యులుగా ఎం.శాంత, ఎన్. స్వరూప, పద్మ కృష్ణ, నర్సింగరావు, జి.రేణుక, ఆర్. ప్రమీల, జి.వేణు, దేవమ్మ, పి.రేణుక, ఎస్. జ్యోతి, వి.భారతి, ఎం.రేణుక యాదగిరి బి.వరలక్ష్మి డి పెంటమ్మ కే.భాగ్య, మురళి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు ఎర్రోళ్ల సుమిత్ర, మహిళా సంఘం నాయకురాలు నాగమణి తోపాటు మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమయానికి రాని అధికారులు

### ప్రజా వేదిక ను నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బంది



**చిల్లకూరు, నవంబర్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం. సోమవారం కూడా సమయపాలన పాటించని అధికారులు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటే తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం ఉదయం 11 గంటలు అవుతున్నా హాజరుకాని పలువురు రెవెన్యూ శాఖ అధికారులు ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు. ఆ కార్యాలయంలో కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే సమయపాలన పాటిస్తూ విధులకు హాజరైన ఓ వి ఆర్ ఓ మరో నలుగురు సిబ్బంది మాత్రమే. సమయానికి హాజరైన ఓ వీ,ఆర్,ఓ ఏ ఎస్ ఓ, మరో ఇద్దరు సిబ్బంది తప్ప మరే ఇతర ముఖ్య అధికారులు లేకపోవడం గమనార్హం ఎంతో వ్యయ ప్రయాసలతో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వచ్చిన పలువురు అర్జీదారులు అధికారులు లేకపోవడంతో చెట్ల కింద నిరీక్షిస్తున్న వైనం. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న పలువురు ప్రజలు.ఇప్పుడే సరిగ్గా 11 గంటలకు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న చిల్లకూరు ఎం ఆర్ ఓ మరికొందరు సిబ్బంది. ఉదయం 11 గంటల వరకూ కేవలం ఓ వి ఆర్ ఓ నలుగురు సిబ్బంది మాత్రమే హాజరుకావడం గమనార్హం. ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పలువురు రెవిన్ శాఖ సిబ్బంది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నీరుగారుస్తున్న పలువురు చిల్లకూరు రెవెన్యూ శాఖ కార్యాలయ అధికార సిబ్బంది అంటూ వినిపిస్తున్న విమర్శలు.చిల్లకూరు మండల రెవెన్యూ శాఖ అధికారుల తీరుపై పలువురు మండలం ప్రజల నుండి వినిపిస్తున్న విమర్శలు. వివిధ సమస్యలపై వచ్చే మండల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న పలువురు.

## ఆరోగ్యాన్ని.. అధ్యయనం చేయడంలో రేడియాలజీ కీలకం

### డాక్టర్ జి.వి.సంపత్



**తిరుపతి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మనిషి ఆరోగ్యం స్థితిగతులను అధ్యయనం చేయడంలో రేడియాలజీ, ఇమేజింగ్ టెక్నాలజీలు చాలా ముఖ్యమని నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక చైర్మన్ జీవి సంపత్ తెలిపారు. సోమవారం వేలూరు లోని నరువి హాస్పిటల్స్ వేదిక ఇండియన్ రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ ఆన్ ప్రాక్టికల్ రేడియాలజీ అనే అంశంపై తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలకు సంబంధించిన రేడియోలజిస్టులతో ఒకరోజు కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి సంపత్ మాట్లాడుతూ వైద్య రంగంలో నేడు పరిశోధన నైపుణ్యతను కలిగిన రంగాలను మారుతున్న టెక్నాలజీతో కూడిన అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రేడియాలజీ, ఇమేజింగ్ రంగాలలో కొన్ని న్యాయపరమైన సమస్యలు ఉన్నాయన్నారు. రేడియాలజీ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడానికి తగిన ఆర్థిక సహాయాన్ని పొందడం వంటి అంశాలను రేడియాలజిస్టులు సుదీర్ఘంగా చర్చించారు. రోగికి ఉన్న వ్యాధి వాటి లక్షణాలను కచ్చితంగా తెలపగలిగే సామర్థ్యం కలిగిన అధునాతన ఎక్స్- రే,సిటీ స్కాన్, టెక్నాలజీని వినియోగించుకోవాలని కొందరు తమ అభిప్రాయాలను కాన్ఫరెన్స్ ముందు ఉంచారు. ఎంతో ఉపయోగకరమైన ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నరువి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కాన్ఫరెన్స్ లో ఐఆర్ఐఏ తమిళనాడు, పుదుచ్చేరి అధ్యక్షులు రేడియాలజిస్ట్ డాక్టర్ చిన్నదురై అబ్దుల్లా, ఐఆర్ఐఏ వేలూరు యూనిట్ అధ్యక్షులు మదన్మోహన్, రాష్ట్ర కార్యదర్శి ఫ్లోరా నెల్సన్, సిఎంసి రేడియాలజీ విభాగం వైద్యులు శ్యామ్,శ్రీధర్, సహాన,నరువి హాస్పిటల్ రేడియాలజీ విభాగాధిపతి అశోక్ మిత్ర, డాక్టర్ గురుకృష్ణ, డాక్టర్ ప్రియాంక కలైయరసన్, దేవరాజన్, సుబ్రమణియన్, ఐఆర్ఐఏ లీగల్ అడ్వైజర్ రవిశంకర్, డాక్టర్ ఫ్రాంక్లిన్ ఇర్విన్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం

- బహిరంగ మలవిసర్జన లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం




**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** ప్రతీ కుటుంబానికి సురక్షితమైన తాగునీరు జల్ జీవన్ మిషన్ ద్వారా అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్, డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ అంశాలపై ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి సోమవారం సమీక్షించారు. స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగు పరచుట, పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించుట, మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలుగకుండా ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని కోసం పంచాయతీ రాజ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్య వంతులుగా చేయాలని కోరారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా భూ గర్భ జలాలు పెంచే నిర్మాణాలు కట్టడాలు చేపట్టాలని తెలిపారు. జిల్లా పరిషత్ ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులతో పైపు లైన్లు, నీటి శుద్ధి యూనిట్లు ఏర్పరచాలని డ్వామా ద్వారా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సహకారంతో వీటిపై ప్రజలను చైతన్య వంతులు చేయాలని పేర్కొన్నారు. గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీ ద్వారా తాగునీటి వనరులు నిర్వహించాలని స్పష్టం చేశారు. జన సంచారం ఎక్కువగా ఉండే బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలు, దేవాలయ ప్రదేశాలు, తదితర ప్రదేశాల్లో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్, డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్, ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పై ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డిపిఓ కె. భారతి సౌజన్య, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, డ్వామా పిడి సుధాకర్, డిఎంహెచ్ఓ డాక్టర్ బి.మీనాక్షి, డిఐపిఆర్ఓ కె.చెన్నకేశవరావు, గ్రౌండ్ వాటర్ డిడి రమణమూర్తి, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి సదుపాయలు కల్పిస్తా

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** జిల్లా గ్రంధాలయ సంస్థ శ్రీకాకుళం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలకు సందర్భంగా సోమవారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎర్రన్న విద్యా సంకల్పం కింద జిల్లా కేంద్ర గ్రంధాలయానికి పుస్తకాల బీరువాతో పాటుగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంధాలయానికి బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి వర్యులు గ్రంధాలయ ఉద్యమ పితామహులు,మాజీ కేంద్ర మంత్రి వర్యులు,జిల్లా కలక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి కీర్తిశేషులు ఎర్రంనాయుడు చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి పార్లమెంట్ సభ్యుడిగా నావంతు ఏదయినా కృషి చేయాలనీ ఉదేశ్యంతో గ్రంథాలయాలపై ప్రత్యేకంగా ధృష్టి పెట్టడం జరిగిందని యువత ఎక్కువగా ప్రస్తుత పరిస్థితులలో గ్రంథాలయాలకి వచ్చి చదువు కుంటున్నందున ఎర్రన్న విద్యాసంకల్పం కింద పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలు సమకూర్చినట్లు తెలియజేసారు. కేంద్ర గ్రంధాలయానికి అవసమైన మౌళిక సదుపాయలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్మాట్లాడుతూ గ్రంధాలయంలో విద్యార్థులు పుస్తకాలు చదివి ప్రభుత్వ పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించాలని కోరారు.కార్యక్రమంలో ఉత్తమ గ్రంథపాలకులు ఎం.చంద్రశేఖర్, జి.గోవిందరావు, కె.చిరంజీవులు, ఎన్.చాయారతన్, కాళ్ళరాజు, ఎస్.వీ.రమణ మూర్తికిమంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు వందన సమర్పణ తో ముగిసినది. ఈకార్యక్రమములో శ్రీకాకుళం జిల్లా త్ కేంద్ర గ్రంధాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకర రావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ భాస్కర రాజా, జిల్లాలో గల గ్రంధాలయాది కారులు పాల్గొన్నారు.

## దువ్వాడ శ్రీనివాస్ పై జనసేన పిర్యాదు

### కేసు నమోదు చేసిన పోలీసులు



**శ్రీకాకుళం, నవంబరు 18 (నిఘా న్యూస్):** వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన దగ్గర నుండి 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు వివిధ సందర్భాలలో అప్పటి ప్రతిపక్షనాయకులు నారా చంద్రబాబు నాయుడుపై,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రతిష్టకు భంగం కలిగించే విదంగా,జనసైనికుల మనోభావాలు దెబ్బతినేవిదంగా తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేసారు. జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వివాహాలపైన, వ్యక్తిగత జీవతంపై చాల నీచమైన,సభ్య సమాజం సిగ్గు పడే విదంగా పరుష పదజాలంతో నానా దుర్భాషలాడుతూ దూషించినాడు. బాధ్యత గల ప్రజాప్రతినిధి స్థానంలో ఉంటూ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి,రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుతానని చెప్పి ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా జనసేనా అధ్యక్షులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, అత్యంత విచారకరం.ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు వలన మా పార్టీకి, మా అధ్యక్షులు వ్యక్తిగత ప్రతిష్టకు బంగం కలిగించే విధంగా ఉండటం వలన దువ్వాడ శ్రీనివాస్ పై పిర్యాదు చేయుచున్నామని జనసేన టెక్కలి ఇంచార్జీ కణితి కిరణ్ కుమార్ ఆ పిర్యాదులో పేర్కొన్నారు.ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ విషయంలో టెక్కలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# ప్రభుత్వాలు మారుతున్నా.. మున్సిపల్ కార్మికుల బతుకు మారలేదు

### సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



**మల్కాజిగిరి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అధ్యక్షతన సోమవారం అంబేత్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా మున్సిపల్ వర్కర్స్ జీవితాలలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదన్నారు. కార్మికుల ప్రధాన సమస్యలు చేస్తున్న డిమాండ్స్ ను వివరించారు. మున్సిపల్ వర్కర్స్ ను పర్మనెట్ చేయాలని, కనీస వేతనం 26 వేల ఇవ్వాలి, కారుణ్య నియామకాలు వేంటనే చేయాలి, పని భారం పెరిగినది, కొత్తగా మున్సిపల్ వర్కర్స్ ను తీసుకోవాలన్నారు. కార్మికులందరికి (11 రకాల) కిట్స్ ఇవ్వాలి, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ ఉపాధి, భద్రత కల్పించాలి. కార్మికులకు హెల్త్ కార్డు జారీ చేయాలి. ఈఎస్ఐ డిస్పెన్సరీ లో డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. పండుగ సెలవులు అమలుచేయాలి. కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా ఉంటుందని పాలడుగు సుధాకర్ పేర్కొన్నారు. అనంతరం సిఐటియు మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పనిచేస్తుందన్నారు. మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సిఐటియు యూనియన్ గత 20 సంవత్సరాలుగా అనేక ఆందోళన, పోరాటాలు చేసి కొన్ని హక్కులను సాధించుకోవడం జరిగింది అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు తప్ప మరొక మార్గం లేదన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ నాగరాజు మాట్లాడుతూ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్, అధ్యక్షుడుగా బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులు జె.వెంకన్న, బి.అనురాధ, ఎస్.అంజమ్మ, కార్యదర్శి కొలిపాక నాగరాజు, సహాయ కార్యదర్శులు ఆర్. రేణుక, మహేష్, రేణుక, సంయుక్త కార్యదర్శిలు బి.స్వర్ణలత, ఎస్.నర్సింగరావు, కృష్ణ, ఎం.పద్మ, కోశాధికారిగా: పి.కిషోర్ కుమార్, కమిటీ సభ్యులుగా ఎం.శాంత, ఎన్. స్వరూప, పద్మ కృష్ణ, నర్సింగరావు, జి.రేణుక, ఆర్.ప్రమీల, జి.వేణు, దేవమ్మ, పి.రేణుక, ఎస్.జ్యోతి, వి.భారతి, ఎం.రేణుక యాదగిరి బి.వరలక్ష్మి డి.పెంటమ్మ కే.భాగ్య, మురళి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు ఎర్రోళ్ల సుమిత్ర, మహిళా సంఘం నాయకురాలు నాగమణితో పాటు మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేములవాడకు వరాల వెల్లువ

**మారనున్న పట్టణ రూపు రేఖలు**

**127.65 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల**

**వేములవాడ, నవంబర్ 18(నిఘా న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వేములవాడ ప్రజలకు వేములవాడ అబివృద్ది పనులకు పైసల విడుదల తోటి పనుల ప్రారంభం ఖాయం కావడంతో రాజన్న ఆలయం తో పాటు పట్టణ రూపు రేఖలు మారనున్నాయని తేలిపోయింది. వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు సోమవారం మంజూరు చేసింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ.76 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ఉన్న రోడ్లును వెడల్పు చేసేందు రూ.47.85 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు వగులోకి మురికి నీరు చేరకుండ ఉండాలని మూలవాగులో ఉన్న బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు పైప్లైన్ నూతన డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్ల పనులకు పరిపాలక ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న ఆలయానికి అభివృద్ధి సంక్షేమం కోసం 127 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల వేములవాడ పట్టణవాసులు రాజన్న భక్తులు, హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరీకి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## వెలుగు గుట్టలో శివపార్వతుల కళ్యాణం

**కార్తీక మూడవ సోమవారం ప్రత్యేక పూజలు**



**ఉప్పల్, నవంబర్ 18 (నిఘా న్యూస్):** 200 సంవత్సరాల ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉప్పల్ వెలుగు గుట్ట క్రికెట్ స్టేడియం పక్కన వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం తదనంతరం పంచా మృత అభిషేకాలు అర్చనలు మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. తదుపరి అన్నదానం చేయడం జరిగింది. సాయంత్రం అభిషేకానంతరం కార్తీక దీపం వెలిగించారు. తదుపరి అర్చనలు అన్నాభిషేకం చేశారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు కురుమ, డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, మురళి రమేష్ రెడ్డి, విజయ్ కుమార్, గౌరిగె మల్లేష్, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,సుదర్శన్ నాగమణి, మంజుల, కవిత లక్ష్మి, పాల్గొన్నారు. ఈ కళ్యాణం చేయించిన దాతలు బెజవాడ భవాని శ్రీనివాస్, దాసరి ఉష ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ సురేంద్రమోహన్,పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు రమేష్ కుమార్ శర్మ ఫణి కుమార్ శర్మలు శివపార్వతులను శోభాయమానంగా అలంకరించి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## డిసెంబర్ 1న మాలల సింహ గర్జన



**భువనగిరి, నవంబరు 18 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో డిసెంబర్ 1 పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహ గర్జన జయప్రదం చేయాలని భువనగిరి కౌన్సిలర్ కుసంగుల రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మాలలు అంటే మంచికి వీరత్వానికి మేధా సంపత్తికి ప్రతీక అలాంటి మాలల మహోన్నతమైన చరిత్ర జరుగుతున్న అన్యాయాన్ని అరాచకాలను అలాగే మాలలపై చేస్తున్న విమర్శలు మాలలు అంటే గిట్టని వాళ్ళు అభివృద్ధిని ఓర్వ లేక ఆసుయాతో రగిలివారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మాలలు జనాభా తక్కువ ఉంది. మాలలో ఐక్యత లేదని దుష్ప్రచారం చేసి మాలలకు దక్కాల్సిన రిజర్వేషన్ల ఫలాలు దక్కకుండా చేసి అణచివేయాలని చూస్తున్నారు. ఇది మన మాలల అశ్విత్వానికి ఉనికికి ప్రమాదం వాటిల్లుతుంది. కావునా డిసెంబర్ 1న మాలల సింహ గర్జన జయప్రదం చేయాలని మాల ఐక్యతను కాపాడాలని మాలలు ఏకమై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఇంటి పక్కనే మద్యం అమ్మకాలు



- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు
- భయాందోళనలో కాలనీ వాసులు
- బెల్ట్ షాప్ అనుకొని ఇండ్ల తలుపులు తడుతున్న మందుబాబులు

**పెద్దశంకరంపేట, నవంబరు18 (నిఘా న్యూస్):** శంకరంపేట ప్రియాంక కాలనీలో మద్యం ఏరులై పారు తోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీలో అధిక బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24గంటలు అందుబాటులో దొరుకుతోంది. ఎప్పుడంటే అప్పుడు, ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవుతోంది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతోంది.

### వైన్ షాపులకు అనుబంధంగా

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శన మిస్తున్నాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో ప్రియాంక కాలనీ తో పాటు పేట టౌన్ లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిసాయి. దీనివలన మద్యం బాబులు వీధుల వెంట చెలరేగి పోతున్నారు. బెల్ట్ షాపుల వద్ద మద్యం సేవించిన మందు బాబులను చూసి అటువైపుగా మహిళలు వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. వేల పాల లేకుండా మద్యం షాపులు అనుకొని పక్క ఉన్న నివసించే గృహాల తలుపులు కొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.



# ఎన్యుమరేటర్లపై వేధింపులు తగదు

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్యాల విజయేందర్ రెడ్డి**



**సిద్దిపేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయడం సరికాదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్యాల విజయేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లపై ఉన్నంతధికారులు వత్తిడిని చేస్తూ, ఇబంధులకు గురిచేస్తున్నట్లు వస్తున్న పిర్యాదుల ఆధారంగా సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ,బందారం, అంకిరెడ్డిపల్లి, మర్పడగా, ఖమ్మం పల్లి, సిరిసినగండ్ల, తిమ్మారెడ్డిపల్లి, కొండపాక బాలికలు మరియు బాలుర కే జి బి వి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్నం తదుపరి కుటుంబ సర్వేకు వెళ్తున్న ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెల్సుకున్నట్లు వివరించారు. అధికారులు ఇచ్చిన కుటుంబ సర్వే లిస్టును పూర్తి చేయకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని బదిరింపులకు గురి చేయడం సరికాదని, ఇలాంటి బెదిరింలతో పనులు కావని అన్నారు. ఒక్కొక్క ఇన్యుమరేటర్ కు దాదాపు 150 కుటుంబాలకు పైగా కేటాయించడం వలన అనుకున్న సమయంలో పూర్తి కాలేకపోతుంది, కావున మరో పది రోజులు పొడిగించాలని అధికారులను కోరారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడి ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని డిమాడ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని, 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ ,ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైనా మరుగుదొడ్ల నిధుల్ని వెంటనే సంబంధిత పాఠశాలల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు రామస్వామి, సత్య కృష్ణ, రాములు, కొండపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, కనకయ్య కుక్కునూరు పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రం అంజయ్య శంకర్ యాదయ్య పాల్గొన్నారు.

# విద్రోహ దినం పాటించిన పెన్షనర్లు

**ఈపీఎస్ పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని డిమాండ్**






**కడప, నవంబర్ 18 (నిఘా న్యూస్):** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఈపీఎస్ పెన్షనర్ లకు కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని సోమవారం పిఎఫ్ కార్యాల మీదట పెన్షనర్ లు విద్రోహ దినం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇపిఎస్ పెన్షనర్లకు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు. ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతున్నారని నిత్యాసర వస్తువులు ధరలు మొదలుకొని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో ఈపీఎస్ పెన్షనర్స్ కు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తే ఏ రకంగా బతుకుతారని, ధరలు పెంచిన ప్రభుత్వం పెన్షన్ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి డి ఎ చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని, పెన్షనర్ దారులకు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఈఎస్ఐ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షనర్లకు గతంలో రైల్వేలో రాయితీలు ఇచ్చే వారని ఇప్పుడు రద్దు చేయడం అన్యాయమని ఆయన తెలిపారు. పెన్షనర్స్ సమస్యలపై గతంలో హై పవర్ కమిటీ వేశారని దానిని బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలపై ఫిబ్రవరిలో చలో ఢిల్లీ కార్యక్రమం ఉంది.పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చూడుతున్నట్లు ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కార్యదర్శి కామననురు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, ఏఐటీయూసీ నాగ సుబ్బారెడ్డి బిఎస్ఎన్ఎల్ నాయకులు కళ్యా సుధాకర్, విద్యుత్ సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి , సురేంద్ర యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ డిసిసి బ్యాంక్ పెన్షనర్స్ బ్రహ్మం, సిమెంట్ ఫ్యాక్టరీ నాయకులు బయన్న, ఆల్విన్ పెన్షనర్ససంఘం నాయకులు సాంబశివారెడ్డి పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హరిచంద్ర రెడ్డి పులివెందుల పాపిరెడ్డి వెంకటేశ్వర్లు బాలబాయన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రామ్మూర్తి కర్మ క్రియలకు పులివర్తి నాని ఏర్పాట్లు

**అధికారులతో కలిసి వాహన పార్కింగ్, భోజన ఏర్పాటు వంటి పలు అంశాలపై పరిశీలన**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తిరుగు పయనం**



**తిరుపతి, నవంబర్ 18 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు కుటుంబ సభ్యులు,స్నేహితులు, సన్నిహితులు, నియోజకవర్గ ప్రజలతో కలిసి అంతిమ వీడ్కోలు ఘనంగా నిర్వహించారు.తమ్ముడు అంత్యక్రియలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. నిన్నటితో అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులు ఈరోజు ఇంటి వద్ద జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కర్మ క్రియలకు సంబంధించిన ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఎస్పీ,ఉన్నతాధికారులతో కలిసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. ఈనెల 28వ తేదీ గురువారం కర్మ క్రియలకు ఏర్పాటు చేసినట్లు సమాచారం.కార్యక్రమాలు ముగించుకుని సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ,ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ అండ్ ఆర్టిజి శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి తిరుగు పయనమయ్యారు.రేణిగుంట విమానాశ్రయంలో పలువురు ఎమ్మెల్యేలు, అధికారులతో కలసి వీడ్కోలు పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

## బొడ్రాయి ఊరేగింపులో అపశృతి

**తారాజువ్వ పేలి కార్పొరేటర్‌తో పాటు పలువురికి గాయాలు**

**పోలీసులు దృష్టి సారించాలని విజ్ఞప్తి**





**అంబర్‌పేట, నవంబర్ 18(నిఘా న్యూస్):** అంబర్ పేట బొడ్రాయి (నాభి శిల)పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. ఈ ఊరేగింపు సందర్భంగా బాణసంచా కాల్చడంతో నిప్పులు మీద పడి కార్పొరేటర్ తో పాటు పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పునర్ ప్రతిష్ట కోసం బొడ్రాయి (నాభి శిల), విగ్రహాలను సోమవారం ఉదయం అంబర్‌పేట మహంకాళి దేవాలయం నుండి ఊరేగింపుగా పుర వీధుల మీదుగా తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు సాకలను సమర్పించారు. అయితే మహంకాళి దేవాలయం వద్ద నుండి ఊరేగింపు ప్రారంభమవుతున్న సమయంలో బాణసంచా (తారాజువ్వ)ను పేల్చారు. ఆకాశం పైకి వెళ్లాల్సిన తారాజువ్వ కాస్త ఫ్లై ఓవర్‌కు తగిలి ఊరేగింపు పైకి దూసుకు వచ్చింది.దీంతో ఒక్కసారిగా నిప్పులు చెలరేగి ఊరేగింపులో పాల్గొన్న అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, దేవస్థాన సేవా సమితి సలహాదారులు దుర్గా ప్రసాద్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,సద్గురులకు స్వల్ప గాయాలయ్యాయి. బొడ్రాయి పునర్ ప్రతిష్ట మొదటి రోజే ఊరేగింపులో అపశృతి చోటుచేసుకుని పలువురికి గాయాలు ఇవ్వడం పట్ల అంబర్ పేట గ్రామస్తులను బాధకు గురి చేసింది. ఇదిలా ఉండగా రోడ్లపై, ఊరేగింపు సందర్భంగా బాణసంచా కాల్చడంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అంబర్ పేటలో బొడ్రాయి ఊరేగింపు సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా కాల్చడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

## అంబర్ పేటలో బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం

**అంబర్‌పేట, నవంబర్ 18 (నిఘా న్యూస్):** అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బొడ్రాయి (నాభి శిల) పునర్ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా ప్రారంభమైంది. పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మొదటి రోజు గోపూజ, గణపతి పూజ, దీక్ష ధారణ, యాగశాల, సర్వతోభద్ర మంటపం తదితర పూజలను నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు,ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, పద్మా వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఒప్పంద అంశాలపై జీఓలు జారీ చేయాలి

**ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**శ్రీకాకుళం, నవంబరు18 (నిఘా న్యూస్):** ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆశాలు పోరాట ఫలితంగా ప్రభుత్వం అధికారులు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని,ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఆర్%ఆ%బంగ్లా రోడ్ నుండి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు సంబంధం లేని పనులు అప్పగించరాదని డిమాండ్ చేసారు. ఆశా వర్కర్స్ కు రిటైర్మెంట్ వయసు 62సం.లకు పెంపుదల జీఓ వెంటనే విడుదల చేయాలని, జీఓ ఇచ్చే వరకూ 60 సంవత్సరాలు నిండిన ఆశాల రిటైర్మెంట్ ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేసారు.పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు.

రికార్డులు వెంటనే ఇవ్వాలని,పనిచేసే సెల్ ఫోన్లు ఇవ్వాలని, మట్టి ఖర్చులకు రూ.20వేలు ఇవ్వాలని కోరారు. ఎఎన్ఎమ్ ట్రైనింగ్ అయిన ఆశాలకు వెయిటేజి ఇవ్వాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పు చేయాలని, ఆశాలతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. రూ.10 లక్షలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. మట్టి ఖర్చులకు రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్స్‌ను అసభ్య పదజాలంతో పిలుస్తున్నారని, వేధింపులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ సెలవులు ఆశాలకు కూడా వర్తింపచేయాలి. అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ఆశాలుగా గుర్తించి ఆశాలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. జనాభా ప్రాతిపదికన ఆశలను నియమించాలి. ఖాళీ ఉన్నచోట వెంటనే ఆశ పోస్టులను భర్తీ చేయాలి. పని భారం తగ్గించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ యూనియన్ తో జరిపిన చర్చలులో అంగీకరించిన విధంగా 62 సంవత్సరాలు జీవో ప్రభుత్వం ఇచ్చేవరకు ఆశా వర్కర్లు ను రిటైర్మెంట్ చేయకూడదని కోరారు. మినిట్స్‌లో అంగీకరించిన విషయాలన్నిటి మీద జీవోలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ధర్నా వద్దకు అదనపు డిఎం అండ్ హెచ్ బి.సత్యవాణి వచ్చి మా పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని, ఆశాలకు సంబంధం లేని పనులు అప్పగించవద్దని అధికారులకు ఆదేశిస్తానని తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు డిఎం అండ్ హెచ్ఒకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు.మహాలక్ష్మి, నగర కన్వీనర్ ఆర్.ప్రకాష్, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎమ్.లావణ్య, స్వర్ణలత, దమయంతి, సుజాత, గౌరమ్మ,జ్యోత్స్న, చంద్రకళ, చంద్రమ్మ, స్వర్ణ,సత్య తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com